


# పిల్లల బొమ్మల పత్రిక

Vol. 1 : No. 9

BALA

త్వరలో విడుదల!



సారథి వారి

# గృహప్రవేశం

భానుమతి.... సి యస్. ఆర్... ప్రసాద్
హేమలత... శ్రీరంజిని... శివరావు... రంగస్వామి

DIRECTED by PRASAD
Studio... NEWTONE

SARATHI FILMS LTD.

కథ, సినేరియో, డైలాగ్సు :
గోపీచంద్
పాటలు, సంగీతం :
నళినీకాంతరావు

Distributors For Andhra & Ceded Districts :
Saraswathi Talkies Ltd., BEZWADA.

# ★ త్వరలో విడుదల! ★

తారాగణం :

రఘురామయ్య
అద్దంకి
మాధవపెద్ది
సూరిబాబు
వంగర సుబ్బయ్య
రాజేశ్వరి
రాజరత్నం (బెజవాడ)
సరసీరుహం

మొదలైనవారు.

★

స్టూడియో :
మోడరన్ థియేటర్స్
లిమిటెడ్, సేలం.

★

సంగీతం :
బి. నరసింహారావు

★

సంభాషణలు—పాటలు :
బలిజేపల్లిలక్ష్మీకాంతం

★

ఆర్టు :
జి. ఆర్. కోటు



# భక్త తులసిదాస్

శ్రీ రాజరాజేశ్వరీ నాట్య మండలి చిత్రం..

డైరెక్టర్... లంక సత్యం

ఆంధ్ర దత్తమండలాలకు డిస్ట్రిబ్యూటర్లు :

**పూర్ణా పిక్చర్స్, బెజవాడ.**

నైజాం స్టేటునకు డిస్ట్రిబ్యూటర్లు :

**దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాదు.**

వివరాలకు :

## శ్రీరాజరాజేశ్వరి నాట్యమండలి (ఫిలిం సెక్షన్)

65, లాయడ్స్ రోడ్, రాయపేట, మదరాసు.




# ప్రఖ్యాతిచెందిన వైద్యులు పిల్లల లివర్ వ్యాధులకు ఈ ప్రత్యేకౌషధమును నిర్ణయించి మంచి ఫలితములను పొందినారు.

**ఒక డాక్టరు వ్రాసినది :—**

ఈ బిడ్డల లివరు వాధ్యులకు మీ ప్రత్యేకౌషధములను నాలుగు సంవత్సరములనుండి వాడుచున్నాను. మొదటి రెండు సంవత్సరములలో వాటి అనుభవమును, నమ్మకము నాకు చాలతక్కువ.

ఈ ప్రత్యేకౌషధములపై నా విశ్వాసము అధికమైన కొలది, ధారాళముగా వాడి ఆశలు వదలుకొన్న స్థితులలోకూడ అద్భుతమైన ఫలితములు పొందినాను.

ఈ విధముగా ఈ ప్రాంతములలో వ్యాపించియున్న లివర్ వ్యాధినుండి అనేక జీవితములు రక్షింపబడినవి.




మదిరిపోయిన లివరు రోగి


*Jammi Venkataramanayya & Sons*

జమ్మి వెంకటరమణయ్య అండు సన్సు
8, శాలై వీధి, మైలాపూరు, మద్రాసు
టెలిఫోను నెం. 8139 పో. బా. నెం. 608
టెలిగ్రాం : ' లివర్ క్యూర్ ' మద్రాసు

వ్యాధి ఆరంభస్థితి, ముదిరిన స్థితులలోకూడ ప్రత్యేకౌషధములు ఈయబడును




*Distributors for Andhra and Ceded*
**POORNA PICTURES :: BEZWADA.**

# అరవై సంవత్సరాలు

1 ప్రభవ
2 విభవ
3 శుక్ల
4 ప్రమోదూత
5 ప్రజోత్పత్తి
6 ఆంగీరస
7 శ్రీముఖ
8 భవ
9 యువ
10 ధాతు
11 ఈశ్వర
12 బహుధాన్య
13 ప్రమాది
14 విక్రమ
15 విషు
16 చిత్రభాను
17 స్వభాను
18 తారణ
19 పార్థివ
20 వ్యయ
21 సర్వజిత్తు
22 సర్వధారి
23 విరోధి
24 వికృతి
25 ఖర
26 నందన
27 విజయ
28 జయ
29 మన్మథ
30 దుర్ముఖి
31 హేవిళంబి
32 విళంబి
33 వికారి
34 శార్వరి
35 ప్లవ
36 శుభకృతు
37 శోభకృతు
38 క్రోధి
39 విశ్వావసు
40 పరాభవ
41 ప్లవంగ
42 కీలక
43 సౌమ్య
44 సాధారణ
45 విరోధికృతు
46 పరీధావి
47 ప్రమాదీచ
48 ఆనంద
49 రాక్షస
50 నళ
51 పింగళ
52 కాళయుక్త
53 సిద్ధార్థి
54 రౌద్రి
55 దుర్మతి
56 దుందుభి
57 రుధిరోద్గారి
58 రక్తాక్షి
59 క్రోధన
60 అక్షయ




సంపాదకుడు : న్యాయపతి రాఘవరావు, బి.ఏ.

సహాయ సంపాదకులు : న్యాయపతి కామేశ్వరి, బి.ఏ., ఎల్.టి,

సంపుటి 1.] మదరాసు, ఏప్రిల్, 1946 [సంచిక 9.


# ఈ సంవత్సరాది నాడు
## అందరికీ
## "బాల" జేజేలూ, జోతలూ!

# ఎన్నికలయాయి

బాలరాజ్యంలో మంత్రులుగా వుంటామని, రామూ, సోమూ, సరళా, విరళా పోటీ నిలిచారు. ఎన్నికలు జరిగాయి. చాలామంది బాలబాలికలు ఎంతో ఉత్సాహంగా ఓటు కాగితాలు పంపేరు. కొందరు, వారి వారి అభిప్రాయాలుకూడా రాశారు.

సరే, ఎన్నికలు జరిగాయి. మీరుకోరిన మంత్రులు వచ్చారు. ఈ మంత్రులు మన బాలరాజ్యం బాగా నడిపినన్నాళ్ళూ వాళ్ళని మంత్రులుగా వుంచుదాం. ఎప్పుడైతే వాళ్లు బాగా నడపరో, అప్పుడు వాళ్ళని తీసివేసి, మళ్ళీ ఎన్నికలు జరిపిద్దాం.

"రాజ్యం" నడిపించడం ,అంటే ఏమిటో మీకు తెలుసా? దానిని గురించి మీరు, బాగా పూర్తిగా తెలుసుకోవాలి. మీరు మీ అమ్మల్ని, నాన్నల్ని, అన్నల్ని, బడిలో మేష్టార్ని అడిగి తెలుసుకోండి. మేముకూడా 'బాల'లో వేస్తాం.

# బాలరాజ్యం ఎన్నికలు

"ఓట్లు" ఎన్నెన్ని వొచ్చాయో



రాము

ఓట్లు 1,432



సోము

ఓట్లు 286



సరళ

ఓట్లు 1451



విరళ

ఓట్లు 243

మొత్తము వోట్ల సంఖ్య 3,412

గెలిచినవారు: రాము; సరళ.

రాముకీ, సరళకీ జై !

# ఉగాది

ఉగాది పండుగ
జగాని కంతా
చైత్ర మాసం
చక్రం తిరిగెను
అంతా ఉత్సాహం
అంతా ఉల్లాసం
బాల లందఱు
బంగరు బొమ్మలు
దుస్తులు తొడిగి
ముస్తా బౌచు
గంటా నాదం
వింటూ నడచి
జయ, జయ అంటూ
జెండా ఎత్తండి!
బాలల రాజ్యం
బాగా నిల్పండి!

రచన : సరస్వతి (బొంబాయి)



# ఉగాది

రచన: కవికొండల

ఆదిని - చూడండి! - ఉగాది పండుగ ఎలా వచ్చిందనుకున్నారు ఈభూలోకంలోకి?— ఈ నాటినుంచీ వెనక్కు వెనక్కు ఏడాది ఏడాదిగా మనం వెడతే ఎప్పుడో వోనాడు మొట్టమొదటి మనిషి సృష్టింపబడ్డ రోజువుండదూ? ఆరోజే, ప్రతియేడూ మనం మళ్ళీ ఏటేటా ఎవరి పుట్టిన రోజు వాళ్ళు చేసుకుంటూ వున్నట్టుగా, అందరూ ఆ మొదటి మనిషి పుట్టినరోజుగా భావిస్తూ ఉగాది పండుగ గావిస్తూవున్నారు.

అయితే మొదటి మనిషి ముమ్మొదట ఏం చేశాడో ఎప్పుడైనా తెలుసుకున్నారా?— దేవుడు ఒక మనిషిని చేసి భూమిమీదకు వదిలేశాడు. వదిలేశాడూ అంటే, దెబ్బతగిలేలా ఆకాశంలోంచి అంబుధిలోకి కాదు. దేవుని చేతులు చాలా చాలా దయగలవై, ఉయ్యాల చేరుల్లా వుండి, భూమికి అంటీ అంటనట్టుగా వుంచేశాడన్న మాట.

అలా వదిలేసీ సరికి ఆమనిషి ఎక్కడవున్నాడు? — ఇళ్లేవి? లేవు. వాకిళ్లేవి? లేవు. దళ్లేవి? లేవు. మళ్లేవి? లేవు. ఏమీ లేవు! మానవ నిర్మాణం లేనే లేదు ఎక్కడాను. అంచేత ఒక అడివిని పడ్డాడు. పడంగానే ఆ అడివిలోని చెట్లూ, జంతువులూ, సెలలూ, మలలూ సంచలించి సంతోషం పొందాయి. నాడో మహా పబ్బంగా తలపోసి ఆ మనిషిని చుట్టేసి, చుట్టూ మూగి గంతులు లేశాయి చాలాసేపు. రిచ్చపోయినాయి కొంతసేపు.

# దేవుడు



వేంకటరావు

ఆ మనిషికిన్ని వేఱే చుట్టాలూ పక్కాలూ లేక ఆ మృగాల్తోటీ నగాల్తోటీ, పగ లేకుండా వగ లేకుండా, స్నేహభావంతో వుండా లనిపించింది. వెంటనే ఏతన్మైత్రి సూచకమైన విందుగా అవన్నీ ఓ పచ్చడి తయారు చేశాయి! ఆ పచ్చడి ఏలా తయారు చేశాయో చెప్పండీ చూస్తాను! మీరెవ్వరూ చెప్పలేరు!

ఆనాడు వేపచెట్టు కొత్తగా పూసింది! మామిడి చెట్టు అంతకంటే కొత్తగా కాసింది! పూసిన కొమ్మను అలా ఎగిరి అందుకుంది ఓ కోతి. ఇలా విరిచింది ఓ కొండముచ్చు. అలా దూసింది ఓ అలంబండ. ఇలా ఉష్షున ఊదింది ఓ ఉరాంగ్ ఉటాంగు. మిగిలిందంతా మెత్తనిపువ్వు! పట్టుకుంటే పట్టుకుచ్చు. చిలక వెళ్ళి చెట్టు చెట్టునా గుల్లలొలిచి గింజ తీసి తట్టెడు చింతపండు పట్టుకొచ్చింది. నక్కేమో, చెఱుకు పెఱుక్కొచ్చి ఒకటి ముక్కలు కొట్టి, ఒకటి రసంతీసి, ఎండబెట్టి ఎత్తెడు బెల్లంగావించింది. ఏనుగు, తొండం పైకెత్తి ఓ లేత టెంకాయ నేలకుదించి బొండాం నీళ్ళు అలా వొంచింది. ముక్కలుంచింది. కోకిలమ్మ, తియ్యమధురం, కొయ్యవల్లగాని చెట్టుది వో మామిడికాయ ఎక్కణ్ణుంచో కోసుకొచ్చి తురుము చేసింది. చీమవెళ్ళి సీమమిరప పళ్ళో పుంజెడు, చక్రకేళీ అరటిపళ్ళో డజను లాక్కొచ్చింది. పామేమన్నా, సముద్రపు వుప్పు పడగమీద మోసుకొచ్చింది. ఉడత కూరకే నోరూరి పోతూవుంది. త్వరగా

కానియ్యండి అంది తోకపెగ రేస్తూ.

ఒక పెద్ద చెరువంత పోక పాత్రలో కొబ్బరికాయ నీళ్ళు పోసి, అందులో ఈ కొత్త చింత పండు, కొత్త బెల్లం వేసి, తక్కిన వస్తువు లన్నీ వెంట వెంటనే మునగా తేలా కరగ కదలపడేసి గొప్ప పచ్చడి తయారుచేశాయి.

అని మనిషిని కోరాయి. లేదూ మఱి అక్కడ మొదటి మనిషి అంతా ఆశ్చర్యంగా చూస్తూ? ఈ ఉత్సవం, ఉత్సాహం అంతా ఆ మొదటి మనిషి కోసమేగా!

ఆపాళంగా ఆ మొదట మనిషి మూడు పురిషెళ్ళ పచ్చడి, వేప పువ్వు పచ్చడి, ఆ పొద్దు తన మొదటిపనిగా జుర్రాడు.



ఆ పచ్చడి అంతా పైకీ కిందకూ కలిపింది ఎవరో ఎఱుగుదురా? చెయ్యెత్తు చింపంజీ! అచ్చు మనిషిలా గుంటుంది. మనిషి కాదు. ఈ మనిషి కాని మనిషి, ఆ మృగాలు అన్నీ గుమిగూడి ఐక్య కంఠంగా "పచ్చడి ముందుగా తమరు భోంచేయాలి"

చుట్టూ చేరివున్న వాటి నన్నింటినీ నాటి మైత్రీ భిహ్నంగా చవిచూడ మన్నాడు. ఎక్కడెక్కడివి చేరుకున్నాయి.

సింహం సోలగా నోరు తెఱిచింది. పెద్ద పులి పంజా పళ్లెం చేసుకున్నది. చిఱుత పులులు చెవుల పిల్లులు కోటాన

కోట్లు. వేట కుక్కలు మాను పిల్లులు, తేళ్ళు, లేగ దూడలు, వాంపైలూ వాహనాలూ—అంటే గుఱ్ఱాలు — తండోపతండాలు.


గద్దొచ్చింది. గిద్దొచ్చింది. డేగ, కందిరీగ, మఱిన్నీ మఱిన్నీ మధుపం, షట్పదం, నిప్పుకోడి, నీటి కొంగ.—రాని దొక్కటి లేదు. ఆ పచ్చడి ఆనాడు తమ మొదటి మేతగా, తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా, చేదు చేదుగా, ముద్దు ముద్దుగా, కొద్ది కొద్దిగా, గుద్దులాడుకోకుండా, వద్దన కుండా, వడ్డించమనకుండా అన్నీ వొక్క దొప్పలోంచి తీసుకు ఆరగించాయి. ఆరగించి ఇలా ఆలాపిస్తూ నృత్యం చేశాయి:

'ఉగాది దేవా! వందనము
మా అందఱిదీ ఈ నందనము'

మొదటి మనిషి అన్నాతడు కూడా ఆనందిస్తూ అన్నింటితోనూ కలిసి అదే నృత్యం సాగించాడు. చిత్రం! ఆనాటి మొదటి మనిషి.దంతా శాంతమే! అంతా ఐక్యతే! అంతా స్వతంత్రతే!

మరొకప్పుడు ఉగాది దేవుని కాపరుస్తాను. ముందు మనిషిని తెలుసుకోండి. ముమ్మొదటి మనిషియొక్క అంత శాంతి, అంత ఐక్యత, అంత స్వతంత్రత అలవరుచుకోండి. ఈ కథ పఠిస్తూ పచ్చడి తిన్నారా, వచ్చే సంవత్సరాది పండక్కి ప్రత్యక్షమౌతాడు—ఉగాది దేవుడు. ఎక్కడో వున్నాడు అని అనుకునేరు కనక, మీ చిట్టి చేతులు కడుక్కు జోడించి కనుగోండి! అదుగో! అదుగో! అనండి!

'ఉగాది దేవా! వందనము!
మా అందఱిదీ నీ కుందనము.
మా అందరిదీ నీ కుటీరము.
నీ-నవోత్సాహ సమీరము.



# ఎముకలు మొలుస్తాయా?



అనగా అనగా ఒక చిలుక ఉంది. అది రోజూ జామపండ్లు తిని వాటిలోని గింజలను తీసి భూమిలో పాతిపెడుతూ యుండేది. ఒక రోజున చిలక గింజలని పాతడం ఒక నక్క చూచింది. అప్పుడు నక్క చిలకని ఇలా అడిగింది.

"చిలకమ్మా! చిలకమ్మా! నువ్వు రోజూ జామపండ్లు తినేసి గింజలు ఎందుకు పాతి పెడతావు?

అపుడు "నేను జామపండ్లు తింటున్నాను. కొంత కాలానికి నేనుతినే ఈ చెట్లు చచ్చిపోతాయి. అప్పుడు నాకు పళ్లు దొరకవు. ఇప్పటినుంచే గింజలు పాతితే ఆ చెట్లు చచ్చిపోయేటప్పటికి ఇవి ఎదిగి పెద్దవై కాయలు కాస్తాయి. అపుడు నేను తింటాను." అని చిలకమ్మ అంది.

"నేనుకూడా నేను తినే ఎముకలు పాతితే అవి మొక్కలు మొలిచి, మేకపిల్లల కాయలు కాస్తే నేను తింటాను," అని నక్క అనుకుంది. తన ఇంటికి వెళ్లి ఎములను పాతి రోజూ నీళ్ళు పోస్తూంది.

చిలక జామచెట్లు పెద్దవయినాయి కాని నక్క పాతి పెట్టిన ఎముకలుచెట్లు మొలవలేదు!

పళ్ల గింజలు మొలుస్తాయి గాని ఎక్కడైనా ఎముకలు మొలుస్తాయా?

రచన: గోపరాజు విజయం

(ముదునూరు)

---

[మార్చి సంచికలో 64-వ పేజీలోని "తెలుసా మీకు?" ప్రశ్నకు జవాబు: "కన్ను".



బొజ్జి పిట్ట బొజ్జి పిట్ట
ఎక్కడికి కెళ్లావు?
రాజుగారిని చూడడానికి
లండ నెళ్లాను.
బొజ్జి పిట్ట బొజ్జి పిట్ట
ఏమి తెచ్చావు?
ఇండియా మంత్రిగార్ని
ఈడ్చుకొచ్చాను!

రచన: "బుచ్చి"

# ఉగాది నాడు

వేకువజామున లేవాలి

వేడుక స్నానం చేయాలి

బొట్టుగ కుంకుమ పెట్టాలి

వేపాపూవును తేవాలి

పులుసులో దాన్ని చేర్చాలి

కొద్దిగ బెల్లం కలపాలి

స్వామికి అర్పణ చేయాలి

పిన్న పెద్దలు భుజించాలి

భోజనమునకు లేవాలి

పిండి వంటలను మెక్కాలి

పిమ్మట అందరు సర్దాతో

క్రొత్త బట్టలు కట్టాలి

కోరి పెద్దలకు మ్రొక్కాలి

స్నేహబృందమును చూడాలి

పండుగ సరదా గడపాలి

రచన : పి. లక్ష్మీనారాయణరావు

రామాయపల్లి.



# అది మాకు కావాలి

అబ్బాయిలూ! అమ్మాయిలూ ఆ పండుని మీరు అందుకోగలరా? ఆ పండుపేరు ఆంధ్ర రాష్ట్రం. అదుగో! దగ్గిర కాస్తున్నట్లున్నది! అది ఒక తియ్యనిపండు. అది తింటే మన బొజ్జ చల్లగా వుంటుంది. దానికోసము మన నాన్నలు, మామయ్యలు, తాతయ్యలు చేతులు చాచారు కాని వాళ్ళకు అది అందలేదు. అందక పోయినా, వాళ్ళు కథలో నక్కకు మల్లే ద్రాక్షపండ్లు అందలేదని పుల్లగావున్నవని అనలేదు. మరి మీరన్నా ఈ ఆంధ్ర రాష్ట్రము అన్న తియ్యనిపండుని అందుకుంటారా! మీరు ఎగిరి గంతేసి అందుకోటానికి ప్రయత్నము చేసేటట్లువుంటే ఇదిగో మీకు ఉపాయాలు.

మీ అమ్మని ఏమైనా అడిగినప్పుడు ఇవ్వకపోతే మూతి బిఘాయించుకు కూర్చుంటారే! బడికి వెళ్ళకుండా అన్నము తినకుండా, అట్లా బిగుసుకు కూర్చోండేం? అంతేగాని ఇంట్లో వున్న సామానులు ఊళ్ళో వాళ్ళ సామానులు అన్నీ గిరవాట్లు వేసి విరగగొట్టి గందరగోళము చేయకండి. అప్పుడే మనకందరికి అమ్మగు ప్రభుత్వము మనము కోరినది బుజ్జగించి ఇస్తుంది.

మరి మీ నాన్నలు, మామయ్యలు, తాతయ్యలు, సిగరెట్టు ముక్కతోనో, పొగాకు చుట్టతోనో, పొడుం డబ్బాతోనో కాలము గడపుతూవుంటే, "ఆంధ్రరాష్ట్రము మాటఏమిటి? మర్చిపోయారా? మాకు కావాలి తప్పకుండా కావాలి," అని మారాము చెయ్యండి. మీరు

మారాము చేస్తుంటే వాళ్ళు మీ కోసమైన ఆ తియ్యని పండుని సంపాదించటానికి, గట్టిగా ప్రయత్నము చేస్తారు.

మీ అమ్మల చెవులోకూడా రహస్యముగా చెప్పండి, వాళ్ళని కూడా చేతయితే ప్రయత్నము చేయమని.

ఈ పండు మనకు దొరకిందంటే మనకు మంచిమంచి ఇళ్ళు, బళ్లు, ఊళ్లు, ఫ్యాక్టరీలు, ధనము, ధాన్యము, అన్నీ వస్తాయి.

మీరు ఈ పండుని అందుకోటానికి ఎప్పుడు ప్రయత్నము చేయాలో తెలుసా?

మీకు ఇప్పుడు ఓటు ఇవ్వటము అంటే తెలిసిందికదూ? ఈ ఓట్ల హడావిడి అయిపోయి మనకు క్రొత్త మంత్రులు తయారవుతారే అప్పుడు తగిన సమయము.

ఇప్పుడు మనకి క్రొత్త సంవత్సరము వచ్చింది కదూ? కాబట్టి మనము క్రొత్త క్రొత్త వాటి కోసము ప్రయత్నము చేయాలి.

ఇది చదివినప్పుడు సరేనని సమయము వచ్చినప్పుడు వెనకాడకండేం?

—లక్ష్మీరఘురాం, మదరాసు.

విరళ:—అక్కా! పి. సి. డి. సన్ & కంపెనీ,

మద్రాసువారు— ★ మణిభృంగ ★

(బ్రెయిన్ టానిక్)

11 రకముల శిరోరోగముల రూపుమాపి, అందమగు కుచ్చు వెంట్రుకల పెంచి, ఇంపైనసువాసన కలిగించి, మెదడునకు హాయినిచ్చి, చూపును, వినికిడిని వృద్ధిపరచి, ఎటువంటి భయంకరమైన శిరోరోగమును ఒక గంటలో తగ్గించగల పవరు ఈ తైలమందుయున్నదని గొప్పగా నోటీసులువేస్తున్నారే! మనముకూడా ఒక సీసా వాడి చూదామా?

సరళ: మణిభృంగా? ఇది చాలామంచిదని మా నాన్న, మా అమ్మ చెబుతూ వుంటారు. అభ్యంతరము లేకుండా కొందాము రా. కాని ఏజంట్లు, స్టాకిస్టులు ఎక్కడున్నారో?

విరళ: వారి సంగతి మన కెందుకు? అసలు పి. సి. డి. సన్ & కో. క్రిష్ణదాస్‌స్ట్రీట్, పెరంబూరు, మద్రాసుకే వెళ్దాము.

# క్రొత్త సంవత్సరం

క్రొత్త సంవత్సరాన్ని - వచ్చాను, వచ్చాను -
బొమ్మలూ, పిడతలూ - తెచ్చాను, తెచ్చాను -
బాలల్ల కోసమే తెచ్చాను -
మీకోసమే నేను తెచ్చాను.

మూసిన తలుపులు తెరవండీ -
వేసిన గడియలు తీయండీ -
క్రొత్త సంవత్సరాన్ని - వచ్చాను - వచ్చాను.

బంగారు తల్లులకు
బంగార మిస్తాను
వెండి బాబయ్యలకు
వెండినే యిస్తాను
బీదలకు సాదలకు
వస్త్రాలు యిస్తాను
కడుపునిండా బువ్వ
అందరికి యిస్తాను
గడియలూ తీయండి -
తలుపులూ తెరవండి.
క్రొత్త సంవత్సరాన్ని-
వచ్చాను - వచ్చాను.

—"కా కా జీ"



# మా-బాల

ఉగాదొచ్చింది ఊళ్లోకి
బాలకు నీళ్లూ పోసారు
బొట్టూ కాటుక పెట్టారు
కొత్తా బట్టలు కట్టారు
కోరిన నగలూ పెట్టారు
ఇరుగూ పొరుగూ వచ్చారు
దీవనలెన్నో దీవించి
కానుక లెన్నో యిచ్చారు;
అందరి యిండ్లలో మా "బాల"
ఆడుచు పాడుచు మా "బాల"
ఆనందించే మా 'బాల'
మీ బాలా మా బాలా
అందరియింట్లో మన బాలే!

రచన: సి. హెచ్. అమ్మాణిబాయి
Q. M. H. School
విశాఖపట్నం.

ఉగాది

# కొత్త పిండివంటలు!

రచన: మోదేకుర్తి కామేశ్వరి
పట్టాంబి (మలబార్)

ఇవాళ ఉగాది పండగ. నేనూ, తమ్ముడూ, చెల్లాయీ చీకట్నే లేచాం. మా అమ్మ మాకు తలంటి నీళ్ళుపోసింది. కొత్త బట్టలు యిచ్చింది. కట్టుకున్నాం. మా అమ్మ గోధుమ రొట్టెలు, మామిడికాయ, వేపపువ్వు పచ్చడి ఇచ్చింది. తిని ఆడుకున్నాం. 12 గంటలు అయింది. నాన్నగారు ఆఫీసునుండి వచ్చారు. అమ్మ నాగ్నగారికి, మా కందరికి భోజనంపెట్టింది. చిలగడదుంప బొబ్బట్లూ, మలబారులో వున్నాం కాబట్టి పనసకాయలూ, పళ్ళూ ఎక్కువగా దొరుకుతాయి. కాబట్టి పనసకాయ వరువలూ, పండు తొనలతో పాయసం చేసింది. అందరం తిన్నాం. అన్నీ బలేగా ఉన్నాయి.


మా నాన్నగారు "ఎందుచేత అమ్మ ఈ సంవత్సరం కొత్త పిండివంటలు చేసిందో చెప్పుకోండి చూద్దాం" అన్నారు.

చెపుతాం చూడండి. ఈ సంవత్సరం మన భారతదేశంలో పంటలుపోయి తిండికి కరువు రానున్నదనీ, వీలైనంత పప్పు దినుసులతోను, బియ్యంతోనూ, వంటలు తగ్గించుకొని చిలగడ దుంప, గోధుమ, వాడమని తెలుగు పత్రికలలో పెద్దలందరూ వ్రాస్తున్నారు. అందుచేత అమ్మ ఈ కొత్త పిండివంటలు చేసింది.



# ఆరోగ్య వాచకము

## మొదటి తరగతి



### టీకాలు

(అబ్బాయి, అమ్మవారు సంభాషణ)

అమ్మవారు : వచ్చే ! వచ్చే ! అమ్మవారు !

అబ్బాయి : రాకూ ! రాకూ ! టీకాలున్నవి !

అమ్మవారు : టీకాలుంటే నీకేమి చెయ్యను.

అబ్బాయి : టీకాలున్నవి ఇదిగోచూడుము

అమ్మవారు : నీజోలుకి నే నెన్నడురాను.

రచయిత;

డాక్టరు పోలాకి శ్రీనివాసరావు,

బూరవెల్లి.




[అన్నిహక్కులూ రచయితవి]

# జైహింద్ !

చిలుకా! చిలుకా!
మూడూ రంగుల రామచిలుకా!
చిలుకా నాకూ దూది నిచ్చె
దూదీ తీసుకు చెరఖాకిస్తిని;
చరఖానాకూ దారం ఇస్తే
దారం నేను సంఘంకి స్తిని;
సంఘం నాకూ రొక్కంఇస్తే
రొక్కం తీసుకు మామాకి స్తిని -
మామా నాకు పిల్లానిచ్చె!
పిల్లా పేరు "వందే మాతరం"
నాపేరు "జై హింద్"

రచన: రేగుల రామలింగం
(శికందరాబాదు)




ఎఱ్ఱని రంగుల - రోకలి బండ

సన్నని వీపుల - రోకలి బండ

రైలు బండిలా - రోకలి బండ

వెయ్యి కాళ్లతో - రోకలి బండ

శబ్దము లేకనె - నడచిపోవును

ముట్టుకుంటే - ముడుచుకొపోవును!

రచన: మొలిశెట్టి ఏకాంబర లోకనాథరావు

(విజయనగరం)



# ళ్లు

చిన్న చిన్న గోళ్లు
చిన్నారి గోళ్లు
చింతలూరు కోళ్లు
చీమకుర్తి రాళ్లు
రెంటచింతల రోళ్లు
రేలంగి డోళ్లు
మదరాసు తోళ్లు
మంచి గంధపు వేళ్లు
చిట్టిబాల కాళ్లు
చిన్నికాళ్ల జోళ్లు
ళ్లు! ళ్లు! ళ్లు!

రచన:
బొరిశెట్టి నారాయణమూర్తిగుప్త, మదరాసు.

# కబురు! కబురు!

ఏమి కబురు ?
చిన్న కబురు
ఏమి చిన్న ?
నువ్వు చిన్న
ఏమి నువ్వు ?
చేను నువ్వు
ఏమి చేను ?
పెసరచేను
ఏమి పెసలు ?
పచ్చపెసలు
ఏమి పచ్చ ?
పసుపుపచ్చ
ఏమి పసుపు ?
చాయపసుపు
ఏమి చాయ ?
బాలచాయ
ఏమి బాల ?
హిందుబాల
ఏమిహిందు
జై హిందు !

రచన : పులపాక విజయలక్ష్మి
(కాకినాడ)


# అందచందాలు

- ఇంటికి పాపాయి అందం
- కంటికి కాటుక అందం
- అన్ని అందాలకు మించినది
- ముఖానికి కలరు కుంకుమ.

ఆ- **కలరు కుంకుమ**

తయారుచేయు చోటు ఏది ?

## టి. గురుస్వామి శెట్టి

144, ఆదియప్పనాయక్ వీధి, జి. టి. మదరాసు.



# ఎలకన్న - ఎలకమ్మ

(కా కా జీ)

అత డొక ఎలకన్న
ఆమె ఒక ఎలకమ్మ
ఇద్దరూ అటకపై ఇల్లుకట్టేరు.
ఎలకన్న తారు నలుపు!
ఎలకమ్మ పాల తెలుపు!
ఎలకన్న - ఎలకమ్మ పిల్లలైతేనో,-
నల్లగా కొందరూ - తెల్లగా కొందరూ!

# వస్తున్నవి క్రొత్త నాణెములు!

## తేలిక లెక్కలు!

చిట్టి: అబ్బబ్బ! పరీక్షలు దగ్గిరి కొస్తున్నాయి - ఈ లెక్క ఎంతచేసినా రాకుండావుంది!

చిన్న: (ప్రవేశించి) చిట్టీ! ఏమిటి చేస్తున్నావ్?

చిట్టి: ఇదుగో యీ రూ॥ అ॥ పై॥ ల లెక్క ఎంతచేసినా రాదు. గొడవగా వుంది.

చిన్న: ఇకముందు యీ బాధ సగము తగ్గేరోజులువచ్చాయి తెలుసా?

చిట్టి: ఆ ఏమిటీ? - ఏమి క్రొత్త వచ్చింది?

చిన్న: ఇకముందు రూపాయికి 16 అణాలు, అణాకి 12 పైసలు అని మూడు వరుసలుగా వేసుకొని కూడి 12 తో ఒకసారి, 16 తో ఒకసారి రెండేసి భాగహారాలు చేయడం - యీ నానా అవస్థలు ఇకముందు వుండవు.

చిట్టి: అదెలాగు?

చిన్న: ఇకముందు రూపాయికి 100 శాతములట. శాతములనే "సెంట్లు" అనికూడా అంటారు. నూరు సెంట్లు ఒక రూపాయి; 50 సెంట్లు అర్ధరూపాయి; 25 సెంట్లు ఒక పావలా - తరువాత 10 సెంట్లు, 5 సెంట్లు, ఒక సెంటు ½ సెంటు - ఇలాగ నాణెములు పెడతారట!

చిట్టి: అయితే మన బేడలు, అణాలు, కానులు, దమ్మిడీలు-వీటి గతి ఏమిటి?

---

రచన: దాసు దామోదరరావు, రాజమండ్రి.

---




చిన్న : అవి పోయి, వేరే నాణెములు వస్తాయి. ఇకముందు మనకి లెక్కలు తేలికే.

ఉదహారణకి 175 సెంట్లు రూపాయిలలోనికి మార్చాలంటే ఒకటి తరువాత చుక్క పెట్టి 1.75 రూ॥ అని తేలికగా చెప్పవచ్చును.

చిట్టి : నిజమే ! ఎంత తేలిక ! మధ్యమధ్య భాగహారములు ఉండకుండా ఏకముగా చుక్కలు పెట్టి లెక్కలు చేసుకోవచ్చును....

సరేగాని—ఈమార్పు ఒక్క రూపాయిల లెక్కలకేనా, లేక మిగిలిన వాటికి-అనగా తూనికలు, కొలతలూ వీటికి కూడానా?

చిన్న : ముందు యీ పద్ధతి రానిద్దూ-తరవాత అవికూడా వస్తాయి.

చిట్టి : ఆ గందరగోళము-అంటే డజన్లు, గ్రోసులు, దస్తాలు, రీములు, సేర్లు, టన్నులు, కుంచాలు, గాలన్లు యిలాగ మన ఎక్కాల పుస్తకంలో వల్లమాలిన మానాలు మనం కంఠత పట్టవలసి వస్తోంది.

చిన్న : అవును. చక్కగా వీశకి 100 తులములు; కుంచమునకు 100 గిద్దలు—ఇలాగ తేలిక చేయిస్తే సుఖపడతాము.

చిట్టి : సరే గాని—ఇంకో చిన్న సంగతి. ఈ దశాంశపద్ధతి ఎవరు ముందు కనిపెట్టారో?

చిన్న: దశాంశముల ప్రకారం శతాంశముల ప్రకారం లెక్కలు వేయడం కనిపెట్టినవారు మనవారేనట తెలుసా? మనవారు అరబ్బులకు నేర్పగా, అరబ్బువలన యూరోపియనులు నేర్చుకున్నారు; మా మామయ్య చెప్పాడు.




## ● నానా ●

మీతో కలిసి మాట్లాడుకోవడం నాకిదే తొలిసారి. నన్ను మీతో చేర్చుకొంటున్నారు కదూ! మీతో కలిసి ఉండడం నాకెంతో ఆనందంగా ఉంది. మనంఅంతా జట్టు, మనం అంతా ఒకటి.

మీ అందరికీ నేనో నేస్తాన్ని. మీరంతా నాకు నేస్తాలు; నేను మీకొక తమ్ముణ్ణి, మీరంతా నాకు అన్నలు, అక్కలు. నేను మీకో అన్నను, మీరంతా నా చిన్నారి తమ్ముళ్ళు, చిట్టి చెల్లెళ్ళు. మనంఅంతా ఒకళ్లకొకళ్లం అన్నలం, తమ్ములం, అక్కలు, చెల్లెళ్ళాను. మనం అంతా పిల్లలం; భారతమాత పిల్లలం. మనం అంతా ఒకటి-ఎప్పుడూ కలిసి ఉంటాం.

అన్నట్టు నాపేరు చెప్పాలి గదూ? మాఅమ్మ నన్ను ఎప్పుడూ 'నానా' అని పిలుస్తుంది. అమ్మ పిలిచిందే కదూ పేరు. అంచేత నాపేరు 'నానా' మీరూ నన్ను 'నానా' అనే పిలవాలి. ఎప్పుడయినా, ఎక్కడ ఉన్నా 'ఓయ్' అని పలుకుతాను.

మనకి, అంతా సరదాగా ఓ చోట కూర్చుని మంచికథలు చెప్పుకోవడమన్నా, వినడమన్నా చాలా ఆనందం కదూ? మన బాల అంటే ఎంత ఆనందమో అంత ఆనందం. బాలలో మంచి కథలు ఉంటాయి, అందుకే బాల ఆనందం. బాల - ఆనందం రెండూ కలిపి చదవండి; "బాలానందం"

బాల అన్నా, కథలన్నా మనకి వెన్నంతయిష్టం. కనుకనే, అమ్మ, అవ్వ, పిన్ని, తాత, మామ, అన్న అంతా మంచి కథలు చెపుతారు. అమ్మ మంచి కథ చెపుతూంటె అల్లరి పెట్టడం మరిచిపోయి ఎంత బువ్వఅయినా మనకి తెలియకుండా వేగంగా తినేస్తాం.

అవ్వ మంచి కథ ప్రారంభించితే మెల్లగా వింటూనే, కన్నులుమూసి కమ్మగా నిదరోతాం.

మారాంచేస్తూ పుట్టెడు దుఃఖంతో కళ్లమ్మటి నీళ్ళు కార్చుతూ ఏడుస్తూ కూచుంటే పిన్నివచ్చి తమాషాగా నవ్వు పుట్టించే హాస్యం కథ చెప్పంగానే అంత ఏడుపూ మరిచిపోయి ఒక్కసారి కడుపుబ్బ నవ్వుతాం.

## “శివాజీ అన్నయ్య”

కొన్నాళ్ల క్రిందట మనదేశంలో శివాజీ అనే గొప్పరాజు, అనేక యుద్ధాలుచేసి, రాజ్యం గెల్చి, పెద్దరాజ్యం స్థాపించి ప్రజల్ని చక్కగా పరిపాలించినట్లు చరిత్ర పుస్తకాల్లో చదువుకొంటున్నాం.



ఆ శివాజీ మహారాజు అంతటి వీరాధివీరుడయి, పరాయివాళ్ల బాధనుండి తనదేశాన్ని రక్షించుకొని రాజ్యంచేసిన పట్టుదలకు కారణమేమిటనుకున్నారు?

శివాజీకి చిన్నప్పుడు తల్లి చెప్పిన గొప్ప కథలే, శివాజీని అంతటివాడినిగా చేశాయి.

శివాజీ అమ్మపేరు జిజియాబాయి.

శివాజీకి చిన్నతనంలో ఆ తల్లి ప్రతిరోజూ శ్రీరాముడు, అర్జునుడు, భీముడు, అభిమన్యుడు మొదలైన పురాణ వీరుల సాహసాలు, పరాక్రమాలు తెలిపే కథలని, మన దేశాన్ని గొప్పగా ఏలిన విక్రమాదిత్యుడు, చంద్రగుప్తుడు మొదలైన రారాజుల వీరచరిత్రలనూ రాణా ప్రతాపసింహుడు, దుర్గావతీ, మొదలైన దేశభక్తి పూరితులైన మహా వీరుల కథలనూ చెప్తూండేది. తల్లి చెప్పినవన్నీ శ్రద్ధగా వినేవాడు ఆ కథల్లో వీరులనూ, వారి గొప్ప గొప్ప పనులనూ ఎల్లప్పుడూ మనస్సులో తలచుకొంటూ ఉండేవాడు.

అవి విన్నాక, శివాజీకి అంత చిన్న వయస్సులోనే కత్తిపట్టి పగవాళ్ల నందర్నీ నాశనంచేసి తన దేశాన్ని ప్రజల్ని కాపాడాలని ఉద్రూతలూగేవాడు. ఆ రాముడు, ప్రతాపసింహుడు: అర్జునుడు మొదలైన వీరులకు మల్లేతనూ ఒకవీరుడై యుద్ధాలు చేసి రాజ్యం చేయాలని గొప్ప ఉత్సాహం, ధైర్యం, పట్టుదల పొందేవాడు.

అలా అలా పెరిగి పెద్దవాడయ్యాడు. కత్తిపట్టాడు. సైన్యాల్ని చేకూర్చుకొన్నాడు. శత్రువులకు పక్కలో బల్లెంలా దాడీ చేసేవాడు. ఎన్నోయుద్ధాలు చేశాడు, శత్రువుల్ని ఓడించాడు. రాజ్యం గెల్చాడు. గొప్ప సామ్రాజ్యం స్థాపించి తన ప్రజల్ని చల్లగా ఏలాడు. తన దేశాన్ని పరాయివాళ్ల ఏలుబడినుండి తప్పించి, స్వయంగా పరిపాలించి కీర్తిపొందేడు.

చూశారా! శివాజీ ఎంత గొప్పవాడో! శివాజీవంటివారు మన దేశంలో ఎంతోమంది పుట్టారు. వీరులుగా కీర్తిగడించారు. శివాజీ, సుభాష్ చంద్రబోసు మొదలైనవాళ్లంతా మన దేశం అనే అమ్మకుచాలా ప్రియమైన ముద్దు పిల్లలన్నమాట. అందుకనే వాళ్ల పేరు అందరి నోటా వినిపిస్తూంటాయి.

చూశారా! శివాజీ ఎంత మంచి పిల్లవాడో! చిన్నప్పట్నించీ తల్లిచెప్పినవన్నీ బుద్ధిగా విని, వీరుడను అవాలనీ తన దేశాన్ని పాలించాలనీ గొప్ప గొప్ప ఆలోచనలు చేసి, పెద్దవాడై అట్లానే యుద్ధాలుచేసి రాజ్యంగెల్చి వీరుడని పేరుపొందాడు!

మంచి వీరుల కథల్ని చెప్పి చిన్నప్పుడే కొడుక్కి అటువంటి గొప్పబుద్ధికలిగినట్లుచేసిన శివాజీ తల్లి జిజియా బాయమ్మ ఎంత మంచి అమ్మో!

అంచేత మనంకూడా అలాంటి మంచి కథలే విందాం, చదువుకొందాం.— చెప్పకొందాం— అదుగో - అమ్మ పిలుస్తోంది—! బువ్వతినడానికి....., మరిచాలా వేళయింది, యివ్వాళిటికి మన కబుర్లు చాలిద్దాం-మీరూ బువ్వ తినరూ? వేళయింది పదండి-అమ్మ మంచి కథలు చెపుతుంది. చెప్పమని అడుగుదాం.


# బాలలకు బహుమానము

(ముచ్చటైన మా రాయల గణితబోధిని బహుమానము)

తెల్లని గ్లేజుకాగితమున పెద్ద అక్షరములలో శుద్ధముగా ముద్రింపబడినవి.

| | | | |
|---|---|---|---|
| రామరామ శతకము | | శ్రీమద్రామాయణ గొబ్బిపాట | 0—2—0 |
| నారాయణ శతకము | 0—2—0 | దాశరథి శతకము | 0—2—0 |
| బాలరామాయణము | 0—2—0 | గజేంద్ర మోక్షము | 0—4—0 |
| కృష్ణ శతకము | 0—2—0 | రుక్మిణీ కల్యాణము | 0—4—0 |
| సుమతి శతకము | 0—2—0 | అమరకోశము | 0—4—0 |
| భాస్కర శతకము | 0—2—0 | నరసింహ శతకము | 0—4—0 |

మద్దులేటి నృసింహ శతకము. (పాకెట్ సైజు. కందములు) 0—2—0

2—0—0. రెండు రూపాయలు పంపిన వారికి పై 12 పుస్తకములు పోస్టేజి మేమే భరించి రిజిష్టరు పోస్టుద్వారా పంపెదము.

టీకాతాత్పర్య శతకములన్నియూ కలవు. తెల్లని గ్లేజుకాగితమున తయారైనవి.

విలాసము: రాయలు అండు కో., పబ్లిషర్సు, కడప.

# క్క — క్కి — కుక్క — క్కె !

రచన : అవసరాల రామకృష్ణారావు (తుని)

లక్కవరపు అక్కప్పగారి పక్కింటి వెఱ్ఱి కుక్క ఒకనాడు అక్కప్పగారి ఇంట్లోకి గ్రక్కున దూరి, ముక్కాలు పీటమీదవున్న రొట్టె ముక్కను ముక్కలు ముక్కలుగా కొరకగా, పక్కనే చింత పిక్కలాడుతూన్న అక్కప్ప అక్క సక్కుబాయి ఒక్క గంతువేసి, ఉక్కు ముక్కవంటి ఒక దుక్కకర్రను ఆ కుక్కమీదికి తన రెక్క బలంతో విసరగా అది గురితప్పి అక్కప్ప ముక్కుకి టక్కున తగిలింది !

ఆ దెబ్బకా అక్కప్ప వెక్కిళ్లు కక్కి, వెక్కి వెక్కి ఏడ్చి "అక్కా ! ఇది ఎక సక్కెమా ?" అని అనగా, అక్క సక్కునకు ఎక్కడలేని దుఃఖమూవచ్చి, ఎంతో మక్కువతో; "అక్కప్పా ! నిక్కముగా చెప్పుచున్నాను. ఇది ఎకసక్కెముకాదు. ఆ కుక్కను ఆదుక్కతో కొట్టబోవ గురి తప్పి టక్కున నీ ముక్కునకు తగిలెను" అనెను.

ఇంతలో తలుపు పక్కనక్కి వున్న ఆ వెఱ్ఱికుక్క గ్రక్కున వెనక్కివచ్చి, సక్కుకాలిని రక్కి ఒక ముక్క ఎక్కపీకి, తన పిక్కబలముతో పారిపోయింది.

లక్కవరపు అక్కప్పగారి ఇంట్లో ఇన్ని ఇక్కట్లకు ఆ వెఱ్ఱి కుక్కయే కారణమని నేను నొక్కి వక్కాణించ గలను!



# దాగుడు మూతలు

రచన : సి. హెచ్. ఆచార్య

మున్నీ ఎక్కడ వున్నాడు ?
చిన్నీ ఎక్కడ వున్నాది ?

మ్యావ్ మ్యావ్ అరచే పిల్లేదీ ?
భౌవ్ భౌవ్ అరచే కుక్కేదీ ?



మున్నీ, చిన్నీ
పిల్లీ, కుక్కా
అందరు ఎక్కడ దాగేరు ?

పిల్లల కొక పాట :

# ఈ భారతదేశము నాదీ

[“రైతుజనములా” అనే సినిమాపాటవలె పాడాలి]

★


భారతీయులా । పుణ్యపు భూమిదిరా ।
పరమాత్ముని కన్నతల్లిరా ।
మరి దొరుకబోదురా - మరువంగలేమురా
హాయిగా । హాయిగా । హాయిగా । హాయిగా ॥భార॥

శ్రీరాముడూ - మన యేసుప్రభూ - మన మొహమ్మదూ -
మన మొహమ్మదూ - మన భారతమాతకు ప్రియులే ।
శ్రీహరిని గొల్తుమా - యోహోనటందుమా
అల్లాహో అక్బరూ - నమాజుచేదమా ॥భార॥

ననాన - ననాన - నననననననననన పుణ్యపు భూమిదిరా ॥పర॥

ఆఁ - ఆఁ - ఆఁ - తల్లి గంగానదీ - సింధుగోదారితో -
క్రిష్ణ కావేరీతో - బంగారు పంటలిచ్చునా -
హరియే రానీ - హరిహరుడే రానీ - యీ భారతదేశము నాదీ -
వీరులు జన్మించిన నా భరతమాతరా - నా వీరమాతరా -
పరదేశ శత్రువులను పారద్రోలురా - వెన్నంటి దరుమురా ॥భార॥

ధీరతతోడా -
వీరతతోడా -
శూరతతోడా -
మన భాగ్యము తలచుకొనీ - మురిసిపోదుమా -
మన భారతమాతకు సంకెళ్లు తీదుమా -
మిన్నెగసి పోదుమా ॥భార॥



—జగ్గయ్ నాయుడు గారబ్బాయ్,
అనకాపల్లి.

(సర్వహక్కులు రచయితవి)

# నా దినచర్య

అమ్మ వచ్చింది
అట్టు పెట్టింది
నాన్న వచ్చారు
నన్ను ఎత్తారు
అన్న వచ్చాడు
ఆట నేర్పాడు
బాల వచ్చింది
బడికి రమ్మంది

—చింతాడ సావిత్రీదేవి
(మదరాసు)

## మనకి ఉన్నాయి ఎన్నో పండుగలు

రచన : జి. వి. రమణయ్యబాబు [కవితాసమితి]

ఉగాది వచ్చింది - ఉల్లాస మొలికింది
ఉగాది పచ్చళ్లు తిందామా ?
ఆడుతూ పాడుతూ ఉందామా ?
ఏడాది
ఆడుతూ పాడుతూ ఉందామా ?

* * *

రామ నవమొచ్చింది - రామన్న పుట్టాడు
శ్రీరామ భజనలూ చేదామా ?
చేతులెత్తి మొక్కుకుందామా ?
రాములకు
చేతులెత్తి మొక్కుకుందామా ?

* * *

వైశాఖ మాసమున - వాసంతుడూవచ్చె
వైశాఖ పూజలూ చేదామా ?
పానకము వడపప్పు లిద్దామా ?
విప్రులకు
విసనకర్రలు పంచి పెడదామా ?

* * *

తొలి పండుగొచ్చింది - తొలివాన కురిసింది
ఉపవాస వ్రతములు చేదామా ?

ఉపహారములు పంచి పెడదామా?
పిల్లలకు
ఉపహారములు పంచి పెడదామా?

* * *

కృష్ణాష్టమొచ్చింది - కృష్ణమ్మ పుట్టాడు
కృష్ణ! కృష్ణ!! కృష్ణ!!! అందామా?
వెన్న ముద్దలు, పాలు పెడదామా?
కృష్ణుడికి
వెన్నముద్దలు, పాలు పెడదామా?

* * *

విఘ్నేశ చవితొచ్చె - విఘ్నేశుడు పుట్టె
గణపతికి పూజలూ చేదామా?
కుడుముల్లు ఉండ్రాళ్ళు పెడదామా?
గణపతికి
కుడుముల్లు ఉండ్రాళ్లు పెడదామా?

* * *

విజయదశమొచ్చింది - విజయమంతా మనదె
వియ్యాలవారిని పిలుదామా?
వింత బొమ్మల కొలువు పెడదామా?
మాయింట
వివిధ బొమ్మల కొలువు పెడదామా?

* * *

అట్లతదియొచ్చింది - ఉట్లకిందా ముద్ద
తెలతెల్లవారగా తిందామా?
బాల చంద్రుని పూజచేదామా?
అట్లతో
బాల చంద్రుని పూజచేదామా?

దీపావళొచ్చింది - దీపాలు వెలిగాయి
కార్తీక స్నానాలు చేదామా ?
కృత్తికా దీపాలు పెడదామా ?
గుడిలోను
కృత్తికా దీపాలు పెడదామా ?

* * *

సుబ్బరాయుడి షష్ఠి - సుబ్బన్న దీషష్ఠి
సుబ్రహ్మణ్యుని పూజ చేదామా ?
నెమలి వాహనమిచ్చి కొలుదామా ?
సుబ్బునికి
నెమలి మీదెక్కించి కొలుదామా ?

* * *

సంక్రాంతి వచ్చింది - సంక్రాంతి వచ్చింది
కూతుళ్ళ అల్లుళ్ళ పిలుదామా ?
కట్నాలు కానుకలు యిద్దామా ?
అల్లుడికి
కట్నాలు కానుకలు యిద్దామా ?

* * *

రథసప్త మొచ్చింది - రథము బయలెల్లింది
రంగు రంగుల ముగ్గు లెడదామా ?
రవికి తియ్యనిపాలు పోదామా ?
మనసార
రవికి తియ్యనిపాలు పోదామా ?

* * *

శివరాత్రి - శివరాత్రి - శివరాత్రి వచ్చింది
శివశివా ! యని భజనచేదామా ?
శివుని తాండవలీల చూదామా ?
యీరాత్రి
శివునికై జాగరము లుందామా ?

వెన్న ముద్ద
చిన్ని కృష్ణుడికి
ఎంతో ఇష్టం....
మీకూ ఇష్టమే!



* * *

మీ అమ్మ
గోరు గోరు బువ్వ
గుజ్జు గుజ్జు బువ్వ

కలిపినపుడు
చక్కని వెన్నకాచిన
నెయ్యితో కలిపితేనే

మీరు తినే పప్పుబువ్వ
ఘుమఘుమలాడుతూ
కమ్మగా ఉంటుంది.


* * *

మంచి వెన్నా, నెయ్యా ఎక్కడ దొరుకుతుందో తెలుసా?

ఇక్కడ :

బ్రాంచీలు
1/7 F దక్షిణ మాడవీధి,
మైలాపూరు
57, బిగ్ స్ట్రీటు
ట్రిప్లికేను.

బి. వి. రావు & కో
వెన్న, నెయ్యి వ్యాపారస్తులు
136, పరశువాకం హైరోడు, మదరాసు.
Phone No. 4002



# గీతపద్యాలు

మా అన్నయ్య వీధి వసారాలో కూర్చుని పద్యాలు రాసుకొంటున్నాడు. ఇంతట్లో మా భారతి గబా గబా వచ్చి "ఏం తండి నాన్న గాలండీ చేత్తున్నాలూ—?" అంటూ మా అన్నయ్య చేతిలోనున్న కలాన్ని తన చేత్తో పట్టుకుంది.

"ఒద్దమ్మా! అల్లరిచేయకూ!! పద్యాలు రాసుకొంటున్నాను" అన్నాడు. అంటే,

"నేనూ లాత్తాను" అంటూ రెండోచేత్తో కాగితంకూడా పట్టుకుంది.

"ఒద్దమ్మా! నువ్వు రాయలేవు; నన్నల్లరిపెట్టక ఆడుకుందుకుపో;" అని కొంచెం విసుగ్గా మా అన్నయ్య అంటే—

"అబ్బా!! నేనూ లాత్తాను; కలం కాయితం కావాలి" అంటూ ఏడుపుమొఘం పెట్టింది.

"ఇంద దీనిమీద రాసుకో" అంటూ ఒక చిత్తుకాగితం పెన్సిలూ ఇస్తే...

"నా కిదొద్దు; మీలు లాత్తున్న కలం కాయితం కావాలి" అని కాళ్ళు నేలపైని రాస్తూ రోదనం ప్రారంభించింది,—యింకో కాగితం ఇచ్చి విశ్వప్రయత్నంతో దానిని సముదాయించి మళ్లీ ఎప్పటిలాగే పద్యాలు చెప్తున్నాడు.

అది ఆ కాగితం అక్కడ పారేసి చెప్పినపద్యాలు నీటుగా రాసుకోవడానికని ఉంచుకున్న తెల్ల కాగితాల పుస్తకంలో ఇష్టం వచ్చినన్ని కాకిబికి గీతలు పది పన్నెండు పేజీలవరకు గీసీసి, "నాన్నగాలండీ; నేనెన్ని పద్దాలు లాతానో తూడండీ"—అంటూ పుస్తకంమొఘంముందు పెట్టింది. పద్యం ఆలోచిస్తూన్న మా అన్నయ్యకి ఇదిచూడగానే చెప్పలేనంత కోపంవచ్చింది. కోపం కాదూ? అసలే ఎక్కడా కాగితాలు దొరకని కరువు కాలం, కనబడ్డ పేజీమీదల్లా కాగితం కన్నంపడేటట్టు గట్టిగా గీతలు గీసీసింది,—అయినా కోపం చల్లార్చుకొని,

"ఏంపనిది భారతీ?" అన్నాడు గట్టిగా.

"ఇ...హి...హి...హీ" అంటూ, రెండుచేతులతో పుస్తకాన్ని విప్పిపట్టుకొని, తన రాతను చూస్తూ, ఆనందిస్తూ, తైతైమని గెంతుతూ—

"ఇదా?"

"ఆ! అదే!"

"మీలు లాత్తూవుంటాలూ; అది"

"నేనేమిటి రాస్తాను?... పద్యాలు రాస్తాను"—

"నేనూ పద్దాలే లాచా."

"నీ నెత్తి, ఇవేం పద్యాలు? —పుస్తకం అంతా పాడుచేసి!"

"ఇవా?—ఇవి గీతపద్దాలు."

రచన :

నేమాన సుబ్రహ్మణ్యశాస్త్రి

రాజమహేంద్రవరము.

# ★ వైద్యపుపాట ★

[మా డిశంబరు 'బాల' లో శ్రీ వెంకట పార్వతీశ్వరకవులు 'బాలగీతావళి' లో ప్రచురించిన వైద్యపుపాటను ప్రచురిస్తూ- ఆపాట అర్థము తెలిసినవారు వ్రాసిపంపమని కోరియుంటిమి. దానికి కొన్ని సమాధానములు వచ్చాయి. అందులో ఇది ఒకటి—సం॥]

కా ళ్లా గ జ్జీ - కం (అం) కోళమ్ము
వేగి(గూ) చెక్కా - వెలగామొగ్గ
మొ గ్గా గా దు - మోదుగనీరు (మాడ)
నీ రూ గా దు - నిమ్మలవారి
వా రీ గా దు - వావింట కూర
కూ రా గా దు - కుమ్మరిచట్టి
చ ట్టీ గా దు - చాగలమట్ట
మ ట్టా గా దు - పాపాయి కాలు
కా లూ దీ సి - కడగా (గట్టున) బెట్టు



# "కర్ప్వాణి" అనే కాలిగజ్జి—దానికి మందు

చిన్నపిల్లల కాళ్ళకు 'కర్ప్వాణి' అనే వాడుక పేరుగల గజ్జి ఒకటి పుడుతుంది. అది సాధారణముగా, తేలికగా నయమయ్యేదికాదు. అటువంటి గజ్జికి, ఈ పాటలో మందు వున్నట్టు తెలుస్తుంది. అంకోలము (ఊదుగ), వేగీచెక్క (వేగిస చెక్క), వెలగమొగ్గ. మోదుగనీరు (మోదుగ క్షారము) గాని, మోదుగ మాడలుగాని, నిమ్మలవారి, (నిమ్మకాయ రసము), వావింటకూర (వావింటాకు బసరు), చాగలమట్ట (సాగనారమట్ట) ఇవన్నీ కుమ్మరి చట్టి (మూకుడు) లో వేసి కలిపి, పాపాయి కాళ్ల గజ్జికి రాస్తే గజ్జి నయమయి కాలు గట్టునబడునని అర్థము చెప్పతగును.

ఇందు చెప్పిన ఓషధులన్నిటికి వైద్యశాస్త్రమునందు, క్రిమిహరగుణములు గలవు. దురదలకు, కుష్ఠమునకుగూడ, ఇవి పనికి వచ్చునని శాస్త్రమున చెప్పినారు.

రచన : వి. శంకరశాస్త్రి
ఆర్ష రసాయనశాల, ముక్త్యాల.

# జీవహింస

తల్లి : (కొడుక్కి అన్నం పెడుతూ) "నాయనా! మణిబాబూ! కాకరకాయ పారేయకుండా తినమ్మా, వొంటికి చాలా మంచిది."

మణి : "అది వొంటికేం జేస్తుందమ్మా ?"

తల్లి : "కడుపులో పురుగ్గులుంటే చస్తాయిట."

మణి : అమ్మా! అయితే ఆ కూర నా కొద్దే! గాంధీమహాత్ముడు ఏంచెప్పాడో తెలీదూ? జీవహింస చేయకూడదని; కడుపులో పురుగుని చంపితే మాత్రం పాపం రాదుటే!"

రచన :—ఈమని మణి అమ్మ
(శ్రీకాకుళం)



# చిలిపిచేష్టలు

బాల చిలిపిచేష్టలు పిల్లికి చెలగాటము, ఎలుకకు ప్రాణసంకటము, బాలకు పరమానందము, తాతకు తలనొప్పి.

ఒకరోజు తాత, అవ్వ, పండుకొని నిద్రించుచుండగా వెంటనే బాల మెల్లగావెళ్లి, తాత గడ్డమునకు అవ్వ, కొప్పునకు ముడివేసి, దూరముగా నిలిచి నవ్వుచుండెను. కొంతసేపటికి తాత లేవగనే, తాతగడ్డము అవ్వను గూడ లేపెను. ఎవరిచేష్ట లివి యని, తాత అవ్వలు కోపముతో దిక్కులు చూచునప్పటికి- ఎదురుగా నవ్వుచున్న చిట్టిబాల కనబడెను. అదిగో చిట్టిది. ఈ చేష్టలు చిట్టిచేష్టలే! బాలలకు భయభక్తు లుండవు. అని తాత ముడి విప్పుకొనుచుండ, బాల, తాతయొద్దకువచ్చి, "తాతా!! బాగుందా?" అని అడిగెను.

తాత:—తుంటరిదానా! తంటాలుబెట్టి తమాషా చూడం గోరితివా? నీకీ బుద్ధినేర్పిన వెన్నదొంగ కృష్ణుని తన్నవలె. నిలు!

బాల:—తాతా!! తాతా!, మరి, బాలకృష్ణుఁడు యెప్పుడో అవ్వ తాతలకు ముడివేసినాడట! నేనుగూడ మీకు ముడివేసిన ఎట్లుండునో యని వేసితినితాతా!'

తాత:—పిచ్చి పిల్లా! అవ్వ తాతలకు ముడివేయు కృష్ణ లీలలు, ఇక చాలించు.

* * *

మరొక రోజు తాత తలనొప్పిచే బాధపడుచుండును. అప్పుడు బాలవచ్చి, "తాతా! తాతా!! తలను పట్టుకొనియున్నావెందుకు తాతా?" అని అడుగును.

తాత:—తలనొప్పి యెక్కువగా యున్నదమ్మా! శరీరమంతట్టు ఉష్ణముగా నున్నది.

# రచన: కా. చెన్నరాయుడు, తిరుపతి



బాల:-తాతా! నాకు మంచి వైద్యము తెలుసు. ఇదిగో! వుండు. వేడితగ్గేమందు తెస్తాను. అనిచెప్పి వెంటనే ఇంటిలోనికేగి, పెద్ద చెంబునిండ చల్లని నీరుం దెచ్చి, ముసలి తాత నెత్తిపైన బోసి, తాతా! వేడి తగ్గిందా తాతా! నేను మంచి వైద్యుడ్ని గదా తాతా! అని చెప్పుచుండగనే, తాతకు పిచ్చికోపము వచ్చి దుడ్డుకఱ్ఱ తీసుకొని బాలను కొట్టబోయి క్రిందబడును. ఇంతలో లోపలనుండి అవ్వవచ్చి తాతను కూర్చుండ బెట్టును. పకపక నవ్వుచున్న బాలనుచూచి అవ్వ యిట్లనును. చిలిపిదానా! తాతయ్యను యిట్లు చేయవచ్చునా? "పిల్లికి చెలగాటము, ఎలుకకు ప్రాణసంకటము. తాతకు తలనొప్పి, నీకు పరమానందమా?" రా! ఇటురా! తాతయ్యను లేపుదువురా!

తాత కొట్టునేమో యని, బాల ఏడ్చుచు, తాతయొద్దకు వచ్చును. ఏడ్చుచుండిన బాలను చూచి తాత కోపము చల్లారెను. తాత బాలను ముద్దుబెట్టుకొని 'బాలా! ఏలమ్మా! ఈ గోల?' ఇట్టి తెలివిలేని పనులెప్పుడును చేయబోకు సుమా! మంచి బుద్ధి నిమ్మని దేవుని వేడుము. చిలిపి చేష్టల చెంతంబోకుము.

బాల:—లేదు తాతయ్యా! తమాషాకొఱకు చేసితిని. ఇంక చేయనులే.

# బాల శతకము

రచన : ముళ్లపూడి వెంకటరావు (మదరాసు)

(నాల్గవ భాగము)

ఛందస్సు గణాలు లేకనె
నేరాసిన పద్యములను-స్వీకరించుచు న
న్నుత్సాహ పరుపగోరెద
నా జేజే లివిగో నీకు-గైకొను బాలా!

ఉదయమున మేల్కాంచుచు
భగవత్ప్రార్థనముతోడ-దిన విధులను వే
నొనరించుచు తగువేళకు
గునగున బడికి పొమ్ము-గుణాల బాలా!

స్నేహితులతో తగవాడక
గురువులపై భక్తియుంచి తగునేర్పుగ నీ
చదువులనెల్ల గ్రహించుచు
తగువేళకు ఇల్లుచేరు సుఖముగ బాలా!

తల్లియు తండ్రియు నీపై
ఎంతెంతో ప్రేమ జూపుచుందురు ; వారన్
దైవసమానులు నమ్ముము ;
పూజింపుము వారినెపుడు స్థిరముగ బాలా!

# ★ "బెల్లం" ★

రచన: వి. ఎ. ఆచార్య

ఇదిగో! తమ్ముళ్ళూ!! చెల్లాయిలూ!!! మీ కెప్పుడయినా "బెల్లం" కథ తెలుసా!

ఇదుగో చెప్తా వినండి! వింటారుకదూ!!

ఒకసారి 'బెల్లం' తనని అంతా తినేస్తారని, ఈ పాడు మనుష్యులకు బుద్ధిలేదని, వీళ్ళకు బుద్ధిచెప్పాలని, బ్రహ్మనుగురించి అహోరాత్రములూ తిండి తిప్పలు లేక ఘోరమైన తపస్సు చేసింది.

ఆఖరికి బ్రహ్మ కనపడి యిల్లాగన్నాడు: 'నీ మనస్సులో నున్న ఉద్దేశ్యం గ్రహించేను. కాని నీవు నా యెదుట నుండుటచే నాకుకూడ అందరిమల్లె నిన్ను తినడానికి బుద్ధిపుట్తోంది. కనుక నాయెదుటనుంచి వెళ్ళిపో!" అన్నాడు ఆ వరములిచ్చే ఆయన.

'అయ్యో! నా బ్రతుకింతేనా' అంటూ వెళ్ళిపోయిందా బెల్లం.

ఈ కథ బాగులేదూ!

# ఒకటే తుమ్ము

చందామామ చీరేకట్టి
సన్నాబియ్యం ఒళ్లోపోసి,
అమ్మా నేను చిన్నదాన్ని
అల్లుడువస్తే అంపా బోను,
మామావస్తే మళ్లీ రమ్మను;
చద్దీ కట్టా గుడ్డా లేదు
సాగనంపా పొద్దూలేదు;
ఇరుగు పొరుగు అక్కల్లారా,
ఒకటే తుమ్ము "ఆః ఛి!"

సంపాదన: జగ్గయ్ నాయుడుగారబ్బాయియ్, (అనకాపల్లి)

# "అ ఆ" లు!

అమ్మా! ఆగుము వచ్చితినీ

ఇదిగో ఈశ్వరు వెడెదనూ

"ఉ ఊ" దాస్యము అనియెదనూ

ఋషులనె యెప్పుడు నమ్మెదనూ!

ఎవరూ మీరని, ఏమీ పనియని

ఐదు ఘడియలలో అన్నీ యడిగీ

ఒదుగము మేమని, ఓర్చగలేమని

"ఔరా! పొండ"ని, అంపెద 'దొర' లను

అప్పుడె మనకు స్వేచ్ఛయు గలుగును

అప్పుడె మనకు విద్యయు గలుగును

స్వేచ్ఛతోబాటు విద్యయు గలుగగ.

భారతజాతి ప్రభలవె గాంచుమ!

రచన :–ధవళ సత్యనారాయణమూర్తి.

విశాఖపట్టణము.

# క చ ట త ప లు

క్రమ్మని తెనుగును చదవాలి

చక్కగ భాషను నేర్వాలి

టక్కరి మాటలు విడవాలి

తల్లికి తండ్రికి మ్రొక్కాలి

పంతుల మాటలు వినవాలి

గరిడీ సాములు నేర్వాలి

జగతిని కీర్తిని పొందాలి

డంబము నెప్పుడు మానాలి

దండగ పనులను విడవాలి

బడికీ దినమును పోవాలి

బాలను చక్కగ చదువాలి.

రచన : కె. ఆర్. బాలసుబ్రహ్మణ్యం

V ఫారము ; గుడియాత్తం

# 'ప' గుణింతము

పరువమెంతో నిండి
పాట పాడిందమ్మ
పిన్నపాపలనెత్తి
ప్రీతి పెంచిందమ్మ
పుట్టినదాదిగా
పూలశయ్యలలోన
పృధ్వీతల్లి మాతౄణము తీర్చాలి
పెద్దవారయ్యాక
పేరు తేవాలయ్య
పై వారు మెచ్చాలి
పొలి మేర దాటాలి
పోరాడి శూరులై పోవాలి, గెల్వాలి
పౌరులై బతకాలి
పండిందిలే నాత
పఃఫలమని భరతమాత నవ్వాలి


రచన : "ప్రకాశనంద"

# త్రే! ఫిడేల్ త్రే!

అనగా అనగా ఒక బీద బ్రాహ్మణ కుర్రాడు ఉండేవాడు. వాళ్ల నాన్న రోజూ ఆయ వారం,- ఆయవారం అంటే తెలుసును కదూ, బియ్యం ముష్టి అడుగు కోడం- రోజూ బియ్యం ముష్టి ఎత్తుకొని సంసారం గడుపు కుంటూ వుండేవాడు.

కొన్నాళ్లకి, పాపం ఆతండ్రి చచ్చిపోయాడు. కొడుక్కి ముష్టి ఎత్తుకోడం చాతకాదు. పాట అంటే ఎంతో ఇష్టం. అంచేత, ఆ కుర్రాడు ఏంచేశాడూ, ఇంట్లో వున్న చిల్లిబిందె, చిల్లిచెంబు అమ్మి, ఒక ఫిడేలు కొన్నాడు.

ఒక నాడు, ఆ కుర్రాడు వీధి అరుగు మీద కూర్చొని, 'స' అని ఫిడేలుమీద వాయించేడు. 'స' అనే సరికి ప్రక్కయింటివారు జడిసి పారిపోయారు. 'రి' అనే సరికి ఆ వీధిలోని వాళ్లు పారిపోయారు. 'గ' అనేసరికి ఆపేటలోనివాళ్లు పారిపోయారు. 'మ' అనే సరికి ఆ వూళ్లో ఉన్న వాళ్లందరు పారిపోయారు!




"అయ్యో! అందరు పారిపోతే మరి నాపాట ఎవరు వింటారు!" అంటూ ఆ కుర్రాడు బయలుదేరాడు. ఆఊరు విడిచి వెళ్తూ వుంటే త్రోవలో ఒక

గొల్లవాడు కనబడ్డాడు.

"ఏవయ్యా! నీకు ఒక అర్ధ రూపాయి యిచ్చుకుంటాను. నా సంగీతం వింటావా?" అని మన కుర్రాడు బతిమాలాడు.

"సరే" అని ఆగొల్లవాడు ఒప్పు కున్నాడు.

అబ్బాయి ఫిడేలుతీసి 'స' అని వాయించేడు. ఆశబ్దానికి ఆగొల్లావాడు గాబరా పడి పరుగెత్తాడు. ఆగొల్లాడి వెనకాలే మన అబ్బాయి పరుగెత్తాడు.

"బాబోయ్! బాబోయ్! చాలు! చాలు! మీసంగీతం ఆపండి బాబోయ్!...ఇదుగో యీచింత చెట్టుమీద దయ్యంవుంది. దానికి వినిపించండి బాబోయ్!"అంటూ ఆ గొల్లాడు పారిపోయాడు.

మన అబ్బాయి, చింత చెట్టు దిగువన నిలుచొని ఫిడేలు వాయించేడు.

స, రి, గ, మ, ప, ద అనే సరికి ఆదయ్యం క్రిందికి దబాలున పడి, పరుగెత్తి పారిపోయింది.

ఆదయ్యం అలా పరుగెత్తి తిన్నగా ఢిల్లీ వెళ్లింది. ఢిల్లీ సుల్తాన్ కూతురు మీద వాలింది.

ఢిల్లీ సుల్తాను ఆదయ్యాన్ని వదల్చడానికి ఎందరో వైద్యుల్ని పిలిపించాడు. కాని, ఆదయ్యం వదలలేదు.

ఆఖరికి యీసంగతి మన ఫిడేలు అబ్బాయికి తెలిసింది. తిన్నగా ఢిల్లీవచ్చి, సుల్తాను కూతురు వున్న గదిలోనికి వచ్చేడు. వచ్చి ఇలా అన్నాడు:

"ఏయ్! దయ్యమా!నేనెవరో నీకుతెలుసా !...జాగ్రత్త ! నీవు వెంటనే యీ అమ్మాయిని విడిచి పో !"—అన్నాడు.

దయ్యం వెళ్లలేదు.

"సరే! నీపని పట్టిస్తాను చూడు. ఓరిసేవకా! తే! ఫిడేలు తే!" అన్నాడు మన అబ్బాయి.

ఫిడేలు పేరువినగానేదయ్యం జడిసి పారిపోయింది.

ఢిల్లీ సుల్తాను యీఅబ్బాయి ఉపాయానికి చాలా మెచ్చి, తన రాజ్యంలో అర్ధరాజ్యం ఇచ్చేడు. అంతే కాదు. తన కూతుర్ని కూడా ఇచ్చి పెళ్లిచేశాడట!

బాగుందా యీ కధ ?

రచన: శ్రీపతి కల్పకం, మదరాసు.

# జేజి మామయ్య పాటలు



## మీ పాపాయికి

[ఈపాట - పాడేముందు, ఒక గిన్నెలో సబ్బునీళ్లు పోసి, ఒక బూరాతో ఊది, బుడగలు తెప్పించి వదులుతూ ఈపాట పాడి నేర్పాలి.]

బుడగల్లు! బుడగల్లు!
చిట్టీచిట్టీ బుడగల్లు!
సబ్బూ నీటీ బుడగల్లు
బుడగల్లు! బుడగల్లు!
పొంగులు వారే బుడగల్లు!
- బుస్! బుస్!
బూరా వూదే పెదవుల్లు!
- ఉఫ్! ఉఫ్!
సబ్బూ నీటీ బొబ్బల్లో
బుడ బుడ బుడ మంటూను

తేలిపోయే పడవల్లు!

బుడగల్లు! బుడగల్లు!

పొంగులు వారే బుడగల్లు!

- బుస్! బుస్!

బూరా వూదే పెద్దవుల్లు!

- ఉఫ్! ఉఫ్!

సబ్బా నీటి బొబ్బల్లో

తళ తళ తళ మంటూను

ఎగిరే గాలి విమానాలు

బుడగల్లు! బుడగల్లు!




ఉగాదికి ఆట

# బలిగుడి! బలిగుడి!!

బలిగుడి, బలిగుడి
బలిగుడి, బలిగుడి
బలిగుడి, యాడి
బస్కీ తీసి
కాశీగట్టి,
కన్నాతుచేసి,
నరములు కండలు
తేలేటట్టుగ
ఆటలు ఆడగ రారండీ –
పాటలు పాడగ రారండీ॥
అగ్గిపెట్టెలతో
అట్ట ముక్కలతో
కార్లూ రైళ్లూ
కట్టేదాము;
పాత కాగితాల్
పోగేసుకుని
టాంకి విమానాల్
కట్టేద్దాము;
విను వీధుల్లో
యెగరేద్దాము॥
బాల బాలికల
శాంతి సౌఖ్యముకు
బాలబాలకల
విజ్ఞానానికి
అడ్డమువచ్చే
అధములనెల్ల
పచ్చడి పచ్చడి
చేసేద్దాము
నల్లుల్లాగా నలిపేద్దాము॥
అందుకోసమే
అందర మొకటై
జాతీ మతమూ
పాటించకనే
ఆడేద్దాము
బలిగుడి యాట
బలిగుడి బలిగుడి
బలిగుడి బలిగుడి!

రచన: నంబూరి శ్రీనివాసరావు,
(బండారుగూడెం)

# బొమ్మల పద్యం



బలవంతుడ

నాకేమని

పలువురతో

నిగ్రహించి

పలుకుట మేలా?


బలవంతమైన

సర్పము

చలిచీమల

చేతజిక్కి

చావదె - సుమతీ!



పంపినవారు : A. S. గిరిరావు,

S. S. L. C. (బాపట్ల)

# తొమ్మిది

తొమ్మిది చాలా జిత్తులమారి అంకె. ఎన్నివేల సంఖ్యలకు తొమ్మిదిని కలిపి ఆ వచ్చిన మొత్తంలోని అంకెలను కలిపినాసరే తొమ్మిది మాయమైపోతుంది. దేవుడు భక్తునికి ప్రత్యక్ష మౌతూ మాయమైపోతుండే రెండు గుణాలూ తొమ్మిది అంకెలో వున్నాయి. నిన్ను ఆడిస్తుంది. నవ్విస్తుంది.

తొమ్మిదికి ఎన్ని తొమ్మిదులు కలిపినా ఆ వచ్చిన అంకెలను కలిపితే వచ్చే అంకె తొమ్మిదే.

$9 + 9 = 18$ ; 18 లో $1 + 8 = 9$

$9 + 9 + 9 + 9 + 9 + 9 + 9 = 63$; $6 + 3 = 9$

తొమ్మిది తొమ్ముదులు $= 81$; $8 + 1 = 9$

ఇలాగ మీరు తొమ్మిదిని ఎన్నివేల తొమ్ముదులచే గుణించినా వచ్చే సంఖ్యలను కలిపితే తొమ్మిదే వస్తుంది. తొమ్మిది మాయమవదు.

సరే తొమ్మిదిని మాయంచేయాలని వుందా? మాయమౌతుంది. కాని మరొక్క వింతకూడా వుంది. తొమ్మిదికి ఏ అంకెనైనా కలుపగా వచ్చిన మొత్తం అంకెలను కూడితే మీరు ఏ అంకె అయితే కలిపేరో ఆ అంకెయే వస్తుంది. తొమ్మిది మాత్రం మాయమైపోతుంది. తొమ్మిదికి ఒకటి కలపండి. ఎంత? పది. పది అంటే $1 + 0 = 1$. మీరు కలిపిన అంకె ఒకటి. వచ్చిన సంఖ్యకూడా ఒకటే! 9 కి 2 కలపండి 11. అంటే $1 + 1 = 2$. 9 కి 3 కలపండి, 12. అంటే $1 + 2 = 3$.

కొంచెం పెద్ద అంకెలను తీసుకుందాం.

327 + 9 = 336. 3 + 2 + 7 = 12.

3 + 3 + 6 = 12.

ఇంకా పెద్ద అంకెలను తీసుకుందాం.

3,426,956 కి 9,999 కలపండి. ఎంత వస్తుంది? 3,436,955 వస్తుంది.

3 + 4 + 2 + 6 + 9 + 5 + 6 = 35

9, 9, 9, 9

3 + 4 + 3 + 6 + 9 + 5 + 5 = 35

చూసారా? ఎన్ని తొమ్మిదులు కలిపినా ఆ తొమ్మిది మాత్రం మాయమయింది. మరోవింత కనబడింది.

ఒక పెద్ద సంఖ్యను ఎన్ని తొమ్మిదులతో గుణించినా, ఆ వచ్చిన మొత్తంలోని అంకెలను కలిపితే తొమ్మిదే వస్తుంది.

2694

99

24246

24246

266706

2 + 6 + 6 + 7 + 0 + 7 = 27

2 + 7 = 9

చూసారా? తొమ్మిది తమాషా! తొమ్మిదిలో అంత మహత్యం ఉందన్నమాట. లెఖ్ఖలంటే తల నొప్పికలిగే విద్యార్థులకుకూడా తమాషాలు బాగుంటాయికదూ? ఈ వింతలను అందరికి చెప్పండి.

రచన: సి. ప్రభాకర్.

వ్రేపులబైలు

# కావాలోయి కావాలి!

లాలా. యస్. యల్

చదువుకి - "బాల"
పూజకు - మాల
పాపకి - లాల
కొలతకు - కోల
పశువుకి - సాల
కావాలోయి కావాలి!

వ్రాతకి - కలం
సంగానికి - బలం
శివునికి - శూలం
నూతికి - గేలం
పాటకు - తాళం
కావాలోయి కావాలి!

పిల్లకు - వుగ్గు
చలికి - రగ్గు
వేషానికి - విగ్గు
కుంపటికి - బొగ్గు
స్త్రీలకు - సిగ్గు
కావాలోయి కావాలి

ఇంటికి - అరుగు
దొడ్డికి - మరుగు
ఆటకి - పరుగు
పెట్టికి - పొరుగు
యిరుగుకి - పొరుగు
కావాలోయి కావాలి!

మనిషికి - కూడు
పెళ్లికి - యీడు
కాలికి - జోడు
గుర్రానికి - నాడు
ఆవుకి - తవుడు
చాకలికి - చవుడు
కావాలోయి కావాలి

కోర్టుకి - ప్లీడరు
రోగికి - డాక్టరు
హోటలుకి - సర్వరు
కారుకి - డ్రైవరు
బేరానికి - ఆఫరు
కావాలోయి కావాలి!


# ఏ రంగో ——— నీకు తెలుసా ?

ఏరంగోయ్ -
ఏరంగు ?

బంగారు ముక్క
కొబ్బరి చెక్క
తుమ్మెద ఱెక్క
ఏరంగోయ్ -
ఏరంగు ?

కుంకుమ బొట్టు
కోయిల పిట్ట
గులాబి చెట్టు
ఏరంగోయ్ -
ఏరంగు ?

రచన : కవికుమార దాస్యం అప్పారావు ;
టీచరు, బొరిగవలస.




తూర్పున ఉదయించి మా భాను
పడమరకు వస్తాడు మా భాను
ఉత్తర దక్షిణ మా భాను
ఇరువైపు చూస్తాడు మా భాను
బంగారు రథమెక్కి మా భాను
పరుగెత్తి వస్తాడు మా భాను
కాలచక్రము పట్టి మా భాను
గిరగిర త్రిప్పునూ మా భాను
ప్రాణులను పోషించ మా భాను
వాన కురిపిస్తాడు మా భాను
పడమరను దాగుండి మా భాను
చీకటులు కలిగించు మా భాను
అదుగదుగోవచ్చాడు మా భాను
తూరుపున లేచాడు మా భాను.

రచన : పోలాకి రామారావు (పోలాకి)

# సింగన్న తాత-
# గోరుచుట్టు!



చిప్ప చిప్ప గోళ్లూ
సింగరాయ గోళ్లూ
మాతాత గోళ్లూ
మందాపు రాళ్లూ

[ముసలితాత- సింగన్నకు 'గోరుచుట్టు' లేచి బాధ పడుతూంటే- మనుమరాళ్ళూ, మనుమలు, పరిహాసంచేసి, యీపాట పాడుతారు! తాత బాధ మనుమల కేంతెలుసు?... వైద్యశాస్త్రంలో 'చిప్ప' మనగా గోరుచుట్టు అనిఅర్థం.]

సంపాదన: వి. శంకరశాస్త్రి.

# అమ్మన గున్న

అమ్మన గున్నను ఏమన్నారే
అప్పప్పాలా - పండన్నారే
అప్పుడు కాచిన - నెయ్యన్నారే
కర కర వేగిన - గారెన్నారే
కర్రి ఆవుల - జున్నన్నారే
లేతా కొబ్బరి - పండన్నారే
ముదురూ మామిడి-చెట్టన్నారే
ముంతా మామిడి - పప్పన్నారే

సంపాదన : అయ్యగారి దుర్గాకుమారి
మానేపల్లి.

# బాలా! నీకు తెలియునా?

- పిల్లి తన తల్లి కడుపులో 50 రోజులుంటుంది.
- కుక్క తన తల్లి కడుపులో 60 రోజులుంటుంది.
- పంది తన తల్లి కడుపులో 115 రోజులుంటుంది.
- మేక లేక గొఱ్ఱె తన తల్లికడుపులో 150 రోజులుంటుంది.
- ఆవు తన తల్లి కడుపులో 285 రోజులుంటుంది.
- గేదె తన తల్లి కడుపులో 310 రోజులుంటుంది.
- గుఱ్ఱము తన తల్లి కడుపులో 345 రోజులుంటుంది.
- గాడిద తన తల్లి కడుపులో 380 రోజులుంటుంది.
- ఏనుగు తన తల్లి కడుపులో 615 రోజులుంటుంది.

—బడిపంతులు.


# ఆంధ్ర జ్యోతి

ప్రతి ఆంధ్రుడు తప్పక చదువవలసిన

## జాతీయ మాసపత్రిక

ప్రసిద్ధ రచయితలు వ్రాసిన సారస్వత, రాజకీయ, సాంఘిక విషయములు

సచిత్రముగా ప్రచురింపబడును.

సాలు చందా రూ. 5-0-0

ఆఫీసు : 43, ఆచారప్పన్ వీధి జి. టి. మద్రాసు

# ఆఫ్రికా - - రాక్షసుడు !

●

రచన : చుండూరి భాస్కరమూర్తి



అనగా అనగా ఆఫ్రికాలో అగస్టిన్ అనేరాక్షసుడు ఉండే వాడు. వాడికి మూడుకళ్లుఉండేవి. ఆమూడోకంట్లోనే వాడి ప్రాణ మంతా ఉండేది. వాడుమనుష్యు లనుతిని బ్రతికేవాడు.

ఇలాఉండగా . ఆ చుట్టుపట్ల ఉన్న ఒకపల్లెలో 'హారీ' అనే రైతుండేవాడు. అతనికి 'సాబిదా' అనే 12 ఏళ్లకుఱ్ఱాడు ఉన్నాడు. సాబిదా రోజూ అడవులకు వెళ్లి పశువులను మేపేవాడు.

ఒకనాడు కొంతమందిస్నేహి తులతో సాబిదా అడవులకు వెళ్లాడు. గుట్టలు, కొండలు, చెట్లు, ఎక్కి చాలాసేపు ఆడుకుని, పళ్లు, కాయలుతిని, అలసి, ఒక చెట్టు క్రింద నిదురపోయాడు ఇంతలో ఆ రాక్షసుడు భయంకరంగా అరుస్తూవచ్చాడు. ఒక్కొక్కరినే చేత్తోపట్టుకుని, నోట్లోవేసి కర కర నమిలి మ్రింగివేసినాడు. చాలామందిని తినేశాక సాబిదాని, ఇంకో ఇద్దరిని గుప్పిటిలో పట్టు కొని, తన గుహలోకి వెళ్లి పోయాడు.

కాస్సేపు ఉన్నాక గుఱ్ఱుపట్టి నిద్రపోయాడు. సాబిదా, స్నేహితులు ఇంక తమ ప్రాణములు పోతాయని

బెంగతో ఏడుస్తూ కూచున్నారు. రాక్షసుడు నిద్రనుండి లేవకుండానే పారిపోవాలని ప్రయత్నించారు. కాని; చుట్టుఉన్న ఎముకల ప్రోగులనుచూచి భయపడి కదల్లేక అలాగే ఉండిపోయారు.

సాబిదాకు ఒక ఆలోచన తట్టింది. వెంటనే గబగబ వెళ్లి కాలిపోతూఉన్న ఒక కొఱకంచు తెచ్చి, రాక్షసుని మూడో కంటిమీద పెట్టేశాడు. ఇంకేముంది! రాక్షసుడు ప్రాణం ఎగిరిపోయింది. గిలగిల తన్నుకు చనిపోయాడు.

సాబిదానుచూచి ఊరంతా మెచ్చుకున్నారు. రాక్షసుడి బాధ సాబిదావల్ల పోయింది. కధ కంచికి మనమింటికి వొచ్చాం.


మీ బిడ్డ లివర్ అండ్ స్ప్లీను వ్యాధిచే బాధపడుచున్న యెడల వెంటనే

పాత్రుడుగారి

# బాలసంజీవిని

యీయండి

ఇతర మందులన్నిటికన్న ఇది ప్రశస్తమని మీకే తెలియగలదు.

వివరములకు :—


డా॥ పిళ్లా పాపయ్యా పాత్రుడు & బ్రదరు,

11. దక్షిణమాడావీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణం బ్రాంచి : నెం. 7, సారంగపాణి కోవిల్, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి : నెం. 15, పుగళై పిళ్ళే వీధి, తెప్పకొలం.

ఈ బొమ్మ వ్రాసినది:




చి|| దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి



# అక్కతో 5 నిమిషాలు

చిట్టితమ్ముళ్ళూ, చిట్టి చెల్లాయిలూ! ఉగాదిపండగ వచ్చింది. అందరూ సరదాగా పండగ చేసుకుంటున్నా రనుకుంటాను.

ఈ కొత్త సంవత్సరం పేరు వ్యయ. వ్యయ అంటే ఖర్చు చేయడం. మనం యీ సంవత్సరం మన ఉత్సాహాన్ని వృధాగా ఖర్చుచేయకుండా, బాలసంఘాలు పెట్టి మంచి మార్గాలలో పని చేయాలి. అనవసరమైన ఖర్చులు చేయకూడదు, ఇంతకంటే ఇంకేముంది ?

## బాల సంఘం వార్తలు

చంద్రగిరి జి. ఆర్. భరతయ్యచెట్టి బాలానంద సంఘంలో చేరాడు.

♦ ♦ ♦

మదరాసు ఉదయభాను బాలసంఘంవారు ఉగాది కానుకగా 'ఉదయభాను' అను ఒక చేవ్రాత పత్రిక తయారుచేశారు. ఈ చేవ్రాత పత్రిక నెలల కొకసారి వస్తుంది. చక్కని కథలు, బొమ్మలతో ఎంతో కష్టపడి, ముచ్చటగా తయారుచేశారు. ఎవరికైనా చూడాలని వుంటే, 2/5, వీరభద్రన్ వీధి, మైలాపూరు, ఇంట్లో చూడవచ్చును.

## బాల వార్తలు

నెల్లూరు బాలికల నాటకం :

శ్రీ కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం, మార్చి 3 వ తేదీని జరిగింది. బాలికలు "బుద్ధుడు" నాటకం వేశారు. చి॥ లలిత బుద్ధుడివేషం, చి॥ పద్మజ యశోధర, చి॥ హేమలత చెన్నుడువేషం వేశారు. చి॥ సత్య నాట్యం చేసింది. చి॥ భారతి, కాంగ్రెసు పాటలు పాడింది. జ్ఞానమ్మ, అచ్చ భరతమాతే!



బుద్ధుడునాటకంలో లలిత, పద్మజ.

గుంటూరు సభలు :

మార్చి 23 తేదీని మున్సిపల్ పార్కులో, శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావుగారి అధ్యక్షతను పెద్ద సభ జరిగింది. అంతకు ముందుగానే,

శ్రీ రాఘవేంద్ర విద్యాలయమునుండి, గ్రామమందు గల ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు, బాల బాలికలు ఊరేగింపు ఉత్సవం జరిపిరి.

సభలో ప్రాథమిక పాఠశాలలను మునిసిపల్ ఖాళీస్థలములు, ఉచితముగా యియ్యవలెననియు, ప్రాథమిక విద్యా విధానము రాబోవు ప్రజా ప్రభుత్వము మార్చవలెనని తీర్మానించిరి.

మార్చి 24 తేదీన గుంటూరు ప్రాథమిక పాఠశాలల ఆటల పోటీ పందెముల బహుమానములు ఇచ్చే సభ, శ్రీ సంజీవ తలవార్ గారి అధ్యక్షతను జరిగింది.

కథల పోటీ:

సాధనసమితి, 6782, ఇమాంబావి వీధి, శికంద్రాబాద్ (దక్కన్) వారు తెలుగు కథల పోటీ జరుపుచున్నారు. ప్రవేశ రుసుములేదు. కథ చిన్నదిగా వుండవలెను. గడువు ఏప్రిల్ 15 తేదీ. వివరములు సమితి వారికి వ్రాసిన తెలుసుకొనగలరు.

విజయనగరం బాలికా సంఘం.

చి॥ చాగంటి అమ్మాజీ పెట్టిన బాలికా సంఘం, ప్రతి ఆదివారం కలిసి చిన్న చిన్న ఉపన్యాసాలూ, పాటలూ, రకరకాల ఆటలు ఆడుకుంటూ వుంటారు.

ఈ మధ్య శ్రీరంగం నారాయణ బాబుగారి అధ్యక్షతను సభ జరిగించారు. "తాము చేసిన ప్రయాణం" గురించి కొందరు చెప్పారు. చి॥ జయంతి




చి॥ అమ్మాజీ.

విశాలాక్షి, అమ్మాజీ మొదలైన వారం దరూమాట్లాడి, భారతమాతను, ఆంధ్ర మాతనూ జేజేలు కొట్టారు. ఈ బాలికా సంఘం చాలా బాగా జరుపుతున్నారు.




# పరీక్ష చదువులు

## దర్జా చదువు




అబ్బాయి పుస్తకం పట్టుకొని హాయిగా నిద్రవచ్చేటట్టు చదువుతాడు. పరీక్షకూడా నిద్రపోతుంది.

## అతి చదువు




ఈ అబ్బాయి పరీక్షలముందర నిద్ర రాకుండా పిలక్కి తాడుకూడా కట్టుకున్నాడు. రాత్రీ పగలూ ఒకటే చదువు. తల వేడెక్కి పరీక్ష పాడుచేశాడట!

## వేళపట్టున చదువు



ఈ అబ్బాయి ఏడాది పొడుగునా, పద్ధతి ప్రకారం చదివి, అతిసుళువుకా బాగా పరీక్ష పాసయినాడు.

బొమ్మలు : దేపులపల్లి సుబ్బరాయశాస్త్రి.



# కొత్త పుస్తకాలు: వాటిని గురించి

నరసింహాశతకము (4 అ)

గజేంద్రమోక్షము (4 అ)

చక్కని అచ్చుతో, తెల్లని కాగితములపై ముద్రింపబడినవి.

దొరకుచోటు:

రాయలు అండ్ కో.,

బుక్ పబ్లిషర్సు, కడప.

---

ఆంగ్లో - తెలుగువాచకము (5 అ)

ఇంగ్లీషు మాటలు, తెలుగు అర్థములతో సహా, తేలికగా ఇంగ్లీషు నేర్చుకునేందుకు వీలుగా ప్రచురించారు. చాలా బొమ్మలతో సొగసుగా వుంది.

దొరకుచోటు:

టి. బాలనాగయ్య శెట్టి,

బాలసరస్వతీ బుక్ డిపో, కర్నూలు.

---

అగష్టు గేయాలు (4 అ)

"నెత్తురు కలం" కాశీ విశ్వనాథం గారిచే తయారుచేయబడిన-"మార్చింగ్ సాంగ్", 'జై హింద్', 'బాల కాంగ్రెస్'- మొదలైన 26 పాటలున్నాయి.

దొరకుచోటు:

మోడరన్ రైటర్స్,

కాంగ్రెస్, బెజవాడ.

---

అందరికీ ఉద్యోగాలు (4 అ)

బెంగాలు గ్రామజీవితం నాశన మౌతుంది (4 అ)

యుద్ధంనుండి తిరిగి వచ్చినవారికి ఉద్యోగాలు-ఈ ఉద్యోగాల సమస్య గురించి బి. టి. రణదివెగారు రాశారు.

బంగాళా దేశంలో కరువు, అందువల్ల కలిగిన నష్టంగురించి భవానీసేన్ రాసినదానికి అనువాదం.

ఈ పై రెండు పుస్తకాలూ ప్రజా ప్రచురణాలయం, నారాయణ గుడా, హైదరాబాదు దక్కన్‌వద్ద దొరకును.

కాంగ్రెసు జెండా (6 అ)

శ్రీ మునగపాటి విశ్వనాథశాస్త్రి గారిచే బుర్రకథగా తందానతాన వరుసలో కాంగ్రెసు చరిత్ర వ్రాయబడింది. గ్రామాలలో కాంగ్రెస్ ప్రబోధానికి పనికివస్తుంది.

దొరకుచోటు:

సుందరరాం అండ్ సన్సు,

పబ్లిషర్సు, తెనాలి.

---

విశాలాంధ్రలో ప్రజారాజ్యం (8 అ)

రచన: శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య. ఆంధ్రదేశం ఏదో, ఎలాగుండేదో; ఎలాగైపోయిందో, ఎలాగ ఇకముందు వుండాలో-చాలా విపులంగా వ్రాయబడింది. ప్రతి ఆంధ్రుడు చదవవలసింది.

ఫ్రిస్కో సమావేశం (6 అ)

రచన: మోహన్ కుమార్ మంగళం. ప్రపంచంలో శాంతి స్థాపించడానికి గాను 50 దేశాలు సమావేశమై తీర్మానించిన విషయాలగురించి.

స్టెర్లింగు సిల్వరు (3 అ)

బ్రిటిషువారు మనకి బాకీవున్న ఋణం, అది ఎలాగ కలిగిందో దానిని గురించి బి. టి. రణదివెగారిచే చర్చించబడింది.

ఈ పైమూడు పుస్తకాలు ప్రజాశక్తి ప్రచురణాలయం. బెజవాడలో దొరకును.

నిర్మాణ గానము (8 అ)

రచన: శేషుబాబు. వందిగీతములు, జాతీయగీతులు, ప్రబోధగీతులు, క్రీడా గీతులు, బాలబాలికా గీతులు, డోలికా గీతులు, కృషిగీతులు ఉన్నాయి. పిన్నలు పెద్దలు చదువవలసింది. దొరకు చోటు: సాధనసమితి, సికింద్రాబాదు (దక్షిణ).

తిరుప్పావై (8 అ)

శ్రీ. డి. రామస్వామి అయ్యంగారిచే ఇంగ్లీషులోను, అరవంలోను వ్రాయబడింది. ఆండాళ్ ప్రేమ గీతికలు, అర్థంతో సహా ఇందులోవున్నాయి.

దొరకుచోటు: డి. గోపాలస్వామి, 14. చిత్రకుళం వెస్టు, మైలాపూరు.





తలవెండ్రుకలను పెంచును


రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూదేశ మంతటా దొరకును. వెల సీసా 15 అణాలు

# ఇది చెప్పుకో చూదాం!

## ఏప్రిలు ప్రశ్నలు

### I



### పంపకం

ఈ చదరం ఒక పొలం. అది నలుగురు అన్నతమ్ములది. ఈ చదరపు పొలంలో నాలుగో వంతు చదరాన్ని అమ్మివేశారు. (నల్లనిభాగం)

ఇంక మిగిలిన పొలాన్ని నాలుగు వంతులుచేసి నలుగురికీ పంచాలి. ఆ నాలుగు ముక్కలు సమంగా వుండాలి. వాటి వైశాల్యం, కొలతలు, ఆకారం ఒక్కలాగే వుండాలి. ఏదీ బొమ్మవేసి బాలకి పంపండి చూద్దాం!—"నానా"

### II ఎవరు?

ఎండాకాలంలో, ఒకని భార్య వీధి అరుగుమీద నిలబడింది. అప్పుడు ఆమె భర్త వచ్చి: "నీవు ఎందుకు ఇక్కడ నిలబడ్డావు?"—అని అడిగాడు.

అప్పుడు భార్య ఇలాగ చెప్పింది: "ఒకని భార్యను ఒకడు దొంగతనముగా తీసుకొనిపోయెను. ఆమెను వెదకుటకు ఒకడు వెళ్లెను. వెళ్లిన వాని తండ్రికొరకు ఇచ్చట నిలుచున్నాను"—అనెను.

ఎవరు ఎవరిని తీసుకొనిపోయెను? వెతకినవారు ఎవరు? అతని తండ్రి ఎవరు?

పంపినవారు: మీసాల నరసింహారావు.

# మార్చి 'బాల' లోని ప్రశ్నలకు జవాబులు

## I

### చదరపు చిత్రం

సీ కా య

కా ర ము

య ము డు

## II

### చిత్రప్రశ్న

కనకాచలము

## III

### గొలుసుమాట

| | |
|---|---|
| కాకి | కాకి |
| చాకి | కాడ |
| చామ | చీడ |
| చీమ | చీమ |

మూడు ప్రశ్నలూ సరిగా పంపినవారు:—

మద్రాసు:

ఎ. సుధాకరరావు; ఎ. వి. చంద్రశేఖరరావు; డి. జయలక్ష్మి; ఎ. ఆనందు; ఎ. ఎస్. కల్పకం; అల్లాడి శారద; శశిశేఖ; సరళ; అహల్య; లక్ష్మి; కె. సరస్వతి; కె. రంగనాధరావు; కె. శ్రీనివాసరావు; కె. ఎస్. నారాయణమూర్తి; నిట్ట నిత్యానందము; నిట్ట అన్నపూర్ణమ్మ; నిట్ట రామకృష్ణ; వి. రంగనాథ్; పా. వెం. ఉమ; పా. వెం. మంజుళ; పా. వెం. వెంకట రమణారావు; పా. వెం. బింధు మాధవరావు; పా. వెం. సునందన; పా. వెం. అమృత; పా. వెం. శ్రీనివాసరావు; జి. వి. యంబరమనార్; వి. సావిత్రి; వి. శకుంతల; వి. రామం; కందాకల్పకం; ఆర్. వి. సుబ్బారావు; ఆర్. లక్ష్మిసుందరి కె. రాజమన్నార్; క. చలపతిరావు; కె. వేమలోచన; కె. రాధాకృష్ణ; కె. శఠగోపన్; కె. వేదవల్లి; కె. అంబుజం; కె. శ్రీహరి; కె. పుష్పవల్లి; జి. పాండురంగారావు; జి. శాయి సుధాకర్ రావు; జి. లలితకుమారి; జి. శాంతకుమారి; ఎం. నాగరాజు; శ్రీపతి కల్పకం; ఎస్. రాధాకృష్ణ; ఎస్. సీతాపతి; ఎ. ఎచ్. వి. సుబ్బారావు; డి. వి. వి. జగన్నాధరావు; డి. రుక్మిణీదేవి; ఎం. సీతా మహాలక్ష్మి; పి. వెంకటరమణి; పి. కృష్ణవేణి; పి. శ్యామల; ఎల్. కామేశ్వరి; పి. దుర్గ; జి. వెంకట సుబ్బారెడ్డి; వి. సూర్యనారాయణ; ఎన్. రాఘవేంద్రరావు; ఎన్. గోపాలకృష్ణ; ఎన్. భారతీదేవి; ఆర్. జ్ఞానాంబ; ఆర్. శ్రీ

రామారావు; ఆర్. సీతారామ సత్య నారాయణరావు; సి. రాధాకృష్ణ; సి. సీతారాం; ఎం. భార్గవీదేవి; బాబు జగదీష్; కె. మనోరంజితం; శ్రీ శాయ మహాలక్ష్మి; శ్రీ. వెం. శ్రీరామకృష్ణ.

మచిలీపట్నము:

చంగల్వ బలరామారావు; కంతేటి వెంకట పార్థసారథి; పాలకుర్తి వెంకట రాయులు; ఎస్. మాలతీదేవి; ఎల్. వెంకట ప్రభాకరశర్మ; ఎల్. ప్రభావతీదేవి; ఎల్. కోటేశ్వరరావు; సి. ఎస్. ఆర్. కోటేశ్వరరావు; పి. రామస్వామి; పి. మూర్తి; వి. రాజ్యలక్ష్మి; కె. రాధాకృష్ణ.

గూడూరు:

గుద్దేటి శశాంక శేఖర్.

విశాఖపట్టణము:

క. దశరధరామయ్య; డి. వి. ఆర్. విఠల్; మే. కృష్ణమూర్తి; టి. జయలక్ష్మి; వి. ఎస్. సోమయాజులు; వి. సత్యనారాయణమూర్తి; వి. రత్నం; సి. ఎన్. ఎస్. రామన్; టి. గోవిందరావు; కె. హైమవతి; లంక జగ్గన్న పాత్రుడు; భాస్కరసాహు; ఎ. లక్ష్మినారాయణమూర్తి; సి. రామకృష్ణ శాస్త్రి; పి. ప్రేమచంద్ర; ఎస్. లీలావతి; ఎస్. సుధాకర్; ఎ. ఉమాదేవి; డి. పాండురంగవిఠల్; పి. రాధాలాల్; ఎం. రామస్వామిశాస్త్రి; వేపా సీత; వేపా లక్ష్మి; డి. విశ్వేశ్వరరావు; బి. పాండురంగ విఠల్.

కాకినాడ:

కె. కృష్ణమాచార్యులు; కె. రామానుజాచార్యులు; కె. గోపాలాచార్యులు; కె. పద్మనాయకి; క.సీతాదేవి; బి. టి. లక్ష్మినరసమ్మ; బి. టి. శేషావతారం; కె. సీతామహాలక్ష్మి; కె. శాంతాదేవి; కె. సుబ్బయ్యశాస్త్రి; కె. శ్రీరాములు; ఇ. రామలింగేశ్వరశర్మ; కె. శ్రీనివాసాచారి; పి. వి. సుబ్బారావు; ఎ. జానకీదేవి; ఎ. లక్ష్మిదేవి; వి. గౌరీదేవి; టి. సూర్యనారాయణమూర్తి; పి. వెంకట రామకృష్ణ; ఎ. రామమూర్తి; కె. వి. ఎస్. సూర్యనారాయణ; బి. సత్యనారాయణ.

చిలకలపూడి:

వ. లక్ష్మిసుందరి; వ. లలితాకుమారి.

ధవళేశ్వరం:

బి. వి. వి. సూర్యనారాయణ; జె. వి. రామారావు; ఎం. శ్రీహరిరావు; వంకుర్తి బ్రహ్మానందరావు; ఎస్. రాధాకృష్ణమూర్తి; ఇ. శివసుందరరావు.

పర్చూరు:

పి. తిరువెంగళయ్య.

ఈడుపుగల్లు:

ఎం. అన్నపూర్ణాదేవి; ఎం. గిరి.

దిగుమమాఘుం:

ప్రభాకర్; చిన్నికృష్ణ; డి. వి. దేవ్.

పొన్నూరు:

ఆర్. కృష్ణమూర్తి; బి. నాగిరెడ్డి.

బెంగుళూరు:

బి. ఎస్. సత్యమూర్తి; బి. రాజ గోపాల్.

పాత పొన్నూరు:

జంగం వెంకటేశ్వర్లు.

రాజమండ్రి:

దాసు సంరక్షణరావు; కె. శకుం తలాదేవి; ఆర్. రామచంద్రరావు; ఇ. కామేశ్వరశర్మ; ఎ. నూకరాజు; పి. రామకృష్ణరావు; వి. వేణుగోపాల రావు; వి. కృష్ణవేణి; వి. లక్ష్మీ నర సమ్మ; త. కృష్ణారావు; వి. రామా రావు; వి. సన్నయ్యపంతులు; జు. శ్రీ రామచంద్ర మూర్తి; జు. రాజరత్నం; జు. రాధా కృష్ణకుమారి; జు. వెంక టేశ్వరరావు; పి. సీతా భాస్కరం; ఎస్. శ్రీరామలక్ష్మి; ఎస్. రమణ మూర్తి; ఎస్. సూర్యకాంతం; పి. వీర భద్రరావు; పి. కుసుమబాల; పి. లక్ష్మీ కాంతం; పి. పంతులు.

బాపట్ల:

ఎస్. సీతా రామారావు; బి. ఆర్. శివాజీ; పి. పద్మనాభశర్మ; పి. వెంక టాచలం.

చిత్తూరు:

వి. కె. చౌదరి; కె. ఎస్. విజయ లక్ష్మి.

తెనాలి:

వై. బాలసుబ్రహ్మణ్యాచార్యులు.

మానేపల్లి:

ఎ. దుర్గాకుమారి.

నిడదవోలు:

గుజ్జు సుబ్బారావు; పి. నాగేశ్వర అవధాని.

విజయనగరం:

వెంకుబాయమ్మ; సీతా కమలా బాయమ్మ; మీనాక్షి; వి. బి. టి. సుందరి; ఎం. సత్యవతి; కొ. రామకోటి; కె. రాధాచరనదాసు; కొ. రామ చంద్రప్రసాదగుప్త; కొ. వెంకట కస్తూరీబాయి; కె. రఘునందనరావు; ఎస్. ఆర్. ఎస్. ప్రసాదరావు; జొ న్నలగడ్డ సుబ్బలక్ష్మి; జొన్నలగడ్డ నరసమ్మ; ఎస్. సీమరాణి; ఎస్. వి. మధుసూదనరావు; డి. వై. సంపత్ కుమార్; నా. శశిరేఖ; ఎస్. సులో చనాదేవి; ఎస్. యతిరాజమ్మ; ఎమ్. వెంకటజగ్గమ్మ; ఎం. సుశీల; ఎం. వర హానరసింహారావు; ఎస్.ఎస్.బంగారం; ఎస్- బలరామారావు; కె. లలితా జగ దీశ్వరి; కె. సుశీలాదేవి; వి. నరసిం హం; వి. కామేశ్వరి; ఎం. శకుంతల; బి. సరోజిని; పి. అచ్యుతరాం; ప. రాధాకుమారి; ప. రాధారమణి య. అర్జునరావు; ఎం. లక్ష్మీప్రసాద్; ఎం. కామేశ్వరి; ఎం. అనసూయ; ఎం. నాగసుందరి.

బెజవాడ:

టి. రామశర్మ; టి. రామసీత; తెంజర్ల రాజాకమల; ఎం. సుబ్బారావు; ఎం. చాముండేశ్వర కనకదుర్గ; ఎం. రామకృష్ణశాస్త్రి; ఎం. సుభద్రాదేవి.

నర్సాపురం:

సో. రామచంద్రమూర్తి; కె. సూర్య భాస్కరరావు; చావలి రామారావు; సి. ఎస్. శ్రీనివాసన్; య. శ్రీ రామ మూర్తి

భద్రాచలం:

ఎమ్. రాములు; పి. వి. కె. శేషగిరి రావు; కె. నాగరత్నం; జి. సుబ్బా రావు.

నూజివీడు:

వి. ఎస్. ఆర్. కె. విఠల్; కె. వెంకటరామాంజనేయులు.

గొల్లల వలస:

ఎస్. పాండురంగారావు.

సాలూరు:

జి. వి. సీతారామయ్య.

పెనుగొండ:

ఎస్. వినాయకరావు.

కడప:

ఎన్. సుబ్బారెడ్డి; ఎన్. పి. స్వామి నాయుడు.

రుస్తుంబాద:

అంగర వెంకటసుబ్రహ్మణ్య సాంబ మూర్తి.

అనకాపల్లి:

భోగ్గారపు రాజ్యామణి; కాటికొండ సరోజినీదేవి; చి. సోమేశ్వరరావు కె. ప్రకాశరావు; టి. భారతమాత; కె. సూకయ్యశెట్టి; టి. రామలింగశెట్టి; వి. లక్ష్మీనరసమ్మ; వి. కామేశ్వరి; వి. నీలాద్రిరావు; ఆ. నాగభూషణరావు; మ. సర్వేశ్వరరావు; కె. కోదండ రామారావు; మ. రాజేశ్వరరావు; అ. బుచ్చి సుందరరావు; కె. సుభద్ర; కె. రాధాకృష్ణమూర్తి; కె. సీతారామ; కె. సూర్యలక్ష్మి; ఎం. రమణ; బి. తమ్మయ్య శాస్త్రి.

పాలకొల్లు:

ఎ. వెంకటకృష్ణమూర్తి.

భవనంవారి పాలెం:

పి. వెంకటాచారి.

శ్రీకాకుళం:

లంక వెంకాయమ్మ.

నర్సయ్యపాలెం:

ఎం. చిలకాయమ్మ.

యల్లంపేట:

టి. జయచంద్రుడు.

కుప్పిలి:

కె. కూర్మారావు పట్నాయక్.

పాకాల:

ఎ. పవనాంబ; ఎం. వరదరాజులు నాయుడు; కె. శాంతకుమారి; వి. కృష్ణస్వామి; వి. రాధారుక్మిణి; కె.

మునిలక్ష్మి; ఎస్. నాగరత్నమ్మాళ్; బి. రోజమ్మ; టి. పుష్పావతి; అబ్దుల్ సత్తార్ సాహేబ్; ఐ. వెంకటరత్నం సెట్టి; వి. కృష్ణమ్మనాయుడు.

బరంపురం:

పి. వి. రామదాస్; టి. వి. నాగేశ్వరరావు.

తుంగరామన్నపల్లె:

డి. కృష్ణమ్మనాయుడు.

చంద్రగిరి:

జె. ఆర్. భరతయ్య.

హిందూపురం:

ఎన్. పాండురంగయ్య.

గురజాల:

ఎల్. నాగేశ్వరశర్మ; ఎల్. కన్యాకుమారి; ఎల్. సుబ్బలక్ష్మి.

తిరుపతి:

కె. నరసింహం; ఎస్. టి. నారాయణ; ఇ. శ్రీధర్.

ఏలూరు:

కె. వి. ఎల్. నారాయణ; వి. వి. కోదండరావు; కె. వి. సుబ్బలక్ష్మి; సి. హెచ్; వి. గోపాలరావు; ఎం. జగత్కృష్ణప్రసాద్.

గుంటూరు:

ఎ. ఎల్. ప్రసాదరావు; బి. వి. ఎల్. నరసింహారావు; ఎ. రామమోహనరావు; కె. నరసింహారావు; కె. విఠల్ రావు; కొం. నరసింహారావు.

తాడేపల్లిగూడెం:

ఎం. జోగారావు.




ఆరోగ్యము, బలమునిచ్చు ఈ దివ్యౌషధముచే గత 50 సంవత్సరముల నుండి రోగులకు నిరంతర సేవచేయగలిగినామని సగర్వపడుచున్నాము.

**ఆయుర్వేదాశ్రమము, మద్రాసు**

EASTERNS 362.

అన్ని మందుల షాపులలోను దొరకును.




# పిల్లల తెలుగు ప్రోగ్రాముల వివరాలు

ఏప్రెల్ 15 తేదీ నుంచి మే 15 వరకు.

[211 మీటర్లు, 41.36 మీటర్లమీదా వినొచ్చు.]

## ఏప్రిలు

### 21 వ తేదీ ఆదివారం

మధ్యాహ్నం 2-10 నుంచి 3 వరకు; పిల్లల సరదా ప్రోగ్రాం; పిలుపు పాట; ఉత్తరాల సంచి; "బెప్పో" నాటిక; పుట్టినరోజులు; బాతుకథ; ఆటగుర్రం-చిట్టినాటిక; మెలికిమాట పోటీ; పజుల్ కార్నర్; పోదామా ఇక పోదామా.

### 28 వ తేదీ ఆదివారం

మధ్యాహ్నం 2-10 నుంచి 3 వరకు; పిల్లల సరదా ప్రోగ్రాం; పిలుపు పాట; ఉత్తరాల సంచి; సెలవుల్లో సరదా-నాటిక; పుట్టినరోజు పండుగలు; కోడిపిల్ల-చిట్టి నాటిక; మీరు పంపిన కథలు; పజుల్ కార్నర్; పోదామా.

## మే

### 5 వ తేదీ ఆదివారం

మధ్యాహ్నం 2-10 నుంచి 3 వరకు; పిల్లల సరదా ప్రోగ్రాం; పిలుపు పాట; ఉత్తరాల సంచి; వైశాఖం - నాటిక; పుట్టినరోజు పండుగలు; ఎలకమ్మ సంసారం-చిట్టి నాటిక; మీరు పంపిన కథలూ కబుర్లూ; తాతయ్య కథ; పజుల్ కార్నర్; పోదామా.

### 12 వ తేదీ ఆదివారం

మధ్యాహ్నం 2-10 నుంచి 3 వరకు; పిల్లల సరదా ప్రోగ్రాం; పిలుపు పాట; ఉత్తరాల సంచి; తోడేలూ-మేకపిల్ల-పాటకథ; పుట్టినరోజులు; మీరు పంపిన నాటికలు; నూతిలోనూ జూచితే-పాట; పజుల్ కార్నర్; మెలికిమాట; పోదామా.

Edited and Published by N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore, Madras. Printed by B. Nagi Reddy at B. N. K. Press, 43, Acharappan St., G. T. Madras,

# అమృతాంజనము

## AMRUTANJAN Pied PIPER of India.



# నూతన వత్సర కానుక!

రేణుకా వారి అసమాన కృషి ఫలితం



నాగయ్య నటించు

# త్యాగయ్య

SRI RENUKA FILMS Ltd. MADRAS

డైరక్షన్ :- నాగయ్య

తారాగణము

జయమ్మ, సరిత, హేమలత, లింగమూర్తి, న్యాపతి,

రాయప్రోలు, రాఘవన్, ప్రయాగ, దొరసామి.

తెలుగుసీమలో తెలుగుగాయకు దివ్యచరిత్ర చిత్రలోకాన్ని విస్మితుల చేస్తుంది.

నిర్మాతలు : శ్రీ రేణుకా ఫిలింస్ లిమిటెడ్

16. డాక్టర్ నాయర్ రోడ్, మద్రాస్.

PRINTED AT THE B. N. K. PRESS, 43, ACHARAPPAN ST. G. T. MADRAS